



TGTEL/25/A1132

మానవాళికి

# జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..


'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, వివాహ, జన్మదిన తదితర ప్రకటనల కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 350 | గురువారం , జూన్ 18, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్

## హర్మ్యూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

### భారత నావికుల రక్షణ మాకు ముఖ్యం

**హర్మ్యూజ్‌పై ఆంక్షలు తొలగించడం ప్రపంచానికి అవసరం**

**ట్రంప్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ**

**మోడీ తనకు మంచి మిత్రుడు అంటూ మరోమారు ట్రంప్ వ్యాఖ్య**




**ప్యారిస్,జూన్ 17 :** హర్మ్యూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని, మిగతా2లో...

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

### ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

● ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది ● సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు ● అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ● కులమాతలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం ● ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్



**రంగారెడ్డి,జూన్ 17 :** ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్య మైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎ స్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ. 15 కోట్లతో అంతర్జాతీయ మిగతా2లో...



## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

**ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు**

**అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,జూన్ 17 :** సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం. మిగతా2లో...

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

- రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**కరీంనగర్,జూన్ 17 :** ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మిగతా2లో...

## వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

● అభిమాని చిన్నారి నిరంజన్‌కు పరామర్శ ● వైద్యం కోసం లక్ష రూపాయాల ఆర్థికసాయం ● భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వరంగల్,జూన్ 17 :** ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లారు. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు. నిరంజన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి మీరంటే ప్రాణం అని చెప్పిన నిరంజన్ మాటలకు పవన్ చలించి పోయారు. నిరంజన్‌ను హత్తుకుని ముద్దాడారు. తను ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ పాటలకు వేసిన డాన్స్‌ల వీడియోలను నిరంజన్.. పవన్‌కు చూపించారు. తిరుమల నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు అందించారు. భద్రకాళి ఆలయంలో పూజ చేయించిన అమ్మవారి వెండి ప్రతిమను నిరంజన్ తల్లిదండ్రులకు అందజేశారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో బాలుడి ఇంటి దగ్గరికి చేరుకున్నారు. కాగా, నిరంజన్‌కు చిన్నప్పటి నుంచి పవన్ అంటే ప్రత్యేక అభిమానం. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అతడు తన అభిమాన హీరో మిగతా2లో...

## రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- వారు ఆర్థికంగా ఎదగాలన్న దిశగా కృషి
- పేదలు సన్నబియ్యం తినాలి..రైతులు ఆర్థికంగా ఎదగాలి
- సన్నరకాలను పండించేలా రైతు కమిషన్ సిఫారసు
- కేబినేట్ సబ్ కమిటీలో చర్చించినట్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్ 17 :** రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు, మిగతా2లో...



## టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

**కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ,జూన్ 17 :** నీట్-యూజీ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు. మిగతా2లో...

## రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే...

● దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది ● జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా... ● ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం ● సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే ● పాలేరు నియోజకవరగ్గ బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



**ఖమ్మం,జూన్ 17 :** రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది మిగతా2లో...



## రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

- 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 17** ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై మిగతా2లో...

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

**బెంగాల్, బాహార్‌లే ఇందుకు నిదర్శనం**

**మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య**



**హైదరాబాద్,జూన్ 17 :** 'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. మిగతా2లో...

మానవాళికి జనంవార్త TGTEL/25/A1132
ప్రతి అక్షరం.. జనం కోసం..

# హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

(మొదటి పేజీ తరువాయి)

వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హర్మూజ్ తెరవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందన్నారు. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు కృషి చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య కీలక సంభాషణ జరిగింది. ట్రంప్‌తో ప్రధాని మోదీ ఇలా అన్నారు.. 'ప్రపంచానికి హోర్ముజ్‌ను తెరవడం అత్యవసరం. సముద్రయాన స్వేచ్ఛను కచ్చితంగా కాపాడాలని.. దానిపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం. సముద్ర వాణిజ్య రంగంలో లక్షలాది మంది భారతీయ నావికులు ప్రపంచవ్యాప్తంగా వివిధ సముద్రాల్లో విధుల్లో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను? ఒప్పందంలో నావికుల భద్రతకు భరోసా లభిస్తుందని.. వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఫ్రాన్స్‌లో మాకు కొన్ని అద్భుతమైన సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా భారత ప్రధాని మోడీతో చాలా మంచి చర్చలు జరిగాయి. మేము వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాం. అమెరికా-భారతదేశం మధ్య చాలా విషయాలు జరుగుతున్నాయి. అమెరికా అత్యుత్తమ స్థితిలో ఉంది. మా ఆర్థిక వ్యవస్థ 19.2 ట్రిలియన్ డాలర్లకు పైగా స్థాయికి చేరుకుంది. మేము కర్మాగారాలను, మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నాం. ప్రధాని మోడీ అమెరికాలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. అక్కడ చాలా ఖర్చు చేస్తున్నారు. ఆ కృషిని మేము అభినందిస్తున్నాం. మోడీ నాకు చాలా కాలంగా మిత్రుడు. మా మధ్య ఎప్పుడూ గొప్ప సంబంధం ఉంది. మీతో కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. నాకు భారతదేశం పట్ల చాలా గౌరవం ఉంది. మోడీ ఉన్నంతకాలం భారతదేశం పోషించాల్సిన పాత్ర చాలా ఉంది. మోడీ ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ చాలా గట్టి మనిషి అంటూ అభినందించారు.

# వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కల్యాణ్‌ను కలవాలన్న కోరికను కుటుంబసభ్యులతో వెలిబుచ్చాడు. ఈ విషయం పవన్ వరకు వెళ్లింది. ఆయన తన అభిమాని కోసం హనుమకొండకు వచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన అభిమానిని కలిశారు. అతడికి చెప్పలేనంత సంతోషాన్ని అందించారు. జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే బాలుడు తనకు అభిమాని అని, తనను కలవాలన్న అతడి ఆకాంక్షను తెలుసుకున్న పవన్.. ఉదయం నేరుగా బాలుడి నివాసానికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. తన పర్యటనకు సంబంధించిన ఫొటోలతో 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు అరుదైన వ్యాధితో పోరాడుతూ నన్ను కలవాలనే ఆకాంక్షను వ్యక్తం చేసిన వీడియోను చూశాను. నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చాలని భావించాను. ఈరోజు హనుమకొండలోని అతని నివాసానికి వెళ్లి పరామర్శించాను. అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో అతడి అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం,



ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు స్ఫూర్తిదాయకం. తీవ్రమైన అనారోగ్య సమస్యల మధ్య నిరంజన్ చూపుతున్న మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. భగవంతుని ఆశీస్సులతో నిరంజన్ త్వరగా కోలుకోవాలి. ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో, మరింత ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాంతరాల్లో నిలుపుకొంటాను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపించి దాన్ని పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని పవన్ హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్‌ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటీన్‌లో పని చేసేవాళ్లమని చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటిన్ పెట్టించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నేతలకు సూచించారు. నిరంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే పవన్ వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయన వెంట జనసేన నేతలు శంకర్ గౌడ్, శ్రీరామ్ తాళ్లూరి, రాధారం రాజలింగం, ఆర్ కె సాగర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు.

# రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిల్వ సదుపాయాలపై ఈ సమీక్షలో చర్చించామని తెలిపారు. నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సోనామసూరికి సంబంధించి వివిధ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్లు నిలిపివేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానాలతో తెలంగాణ రైతాంగం నష్టపోతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. గ్రామగ్రామాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతు కమిషన్ తెలిపింది. మేలుజాతి వంగడాలతో రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కమిషన్ సూచించింది. రాబోయే సీజన్లలో నాణ్యమైన వరి రకాల సాగు విస్తరణ లక్ష్యమని పేర్కొంది. ఎఫ్‌సీఐ కొనుగోళ్లు తగ్గించడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని వ్యవసాయ కమిషన్ అభిప్రాయపడింది. రైతాంగాన్ని అదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలి.. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చర్చించింది. బిపిటి 5204, తెలంగాణ సోనా జై శ్రీరామ్, హెచ్ఎంటీ రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందని, వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదాయకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవసాయ కమిషన్ సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోళ్ళకు తగ్గిస్తూ మనల్ని ఇబ్బంది పెడుతోందని వ్యవసాయ కమిషన్ తెలిపింది. అంతేకాక బాయిల్డ్ రైస్ ను ఏమాత్రం కొనుగోలు చేయడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపింది.

# రాష్ట్రంలో సంక్షేమం లేదు..అంతా సంక్షోభమే...

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తిరిగి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమిషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు..కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్‌ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప జిల్లా అభివృద్ధికి వారు పాటుపడిందేమి లేదని స్వార్థ ప్రయోజనాల కోసమే పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రతిరోజు కేసీఆర్ అప్పులు చేశాడని మొరుగుతున్న నాయకులు ఎందుకు చేశారో బదులిచ్చారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో లక్షల కోట్లు అప్పుచేసి ఏమి అభివృద్ధి చేసిందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఆలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతూ అనేక అక్రమాలకు ఊతమిస్తున్నారన్నారు. మరికొద్ది రోజుల్లో ఎస్ ఐ ఆర్ పక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఎ అప్రమత్తంగా ఉండాలన్నారు.

# సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమంది. 'మీరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. మీలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశం లో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగిం చుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు. 'ఈ రోజు టెలిగ్రామ్‌ను నిషేధించారు. రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?' అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ టెలిగ్రామ్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ కూడా ఈ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది 15 కోట్లకు పైగా భారతీయ వినియోగదారులను శిక్షించడమే. ఈ చర్య అసలు లీక్‌లను ఆపదు' అని వ్యాఖ్యానించారు.

# నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు హాల్‌టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

# రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకతతో చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయని గుడిసె వాసులకు మరో అవకాశం ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 వేల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు నిర్మిస్తామని.. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రమాదకర ఇంటి పైకప్పుల మార్పునకు రూ. 2 లక్షల వరకు సాయం అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసంపూర్తిగా వదిలిన ఇళ్లను కూడా ఈ పథకంలో ప్రభుత్వం చేర్చనుందన్నారు. లబ్దిదారుడే ఇంటి నిర్మాణదారడని తెలిపారు. బీఎల్‌సీ విధానంలో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణాల్లో అవసరమైతే జీ ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతి ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వివరించారు.

# సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

# సిఎం రేవంత్‌తో ఈషాసింగ్ భేటీ



**హైదరాబాద్,జూన్ 17 :** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత ఈషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ (రైఫిల్/పిస్టల్) 2026 పోటీల్లో స్వర్ణం సాధించి ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్న నేపథ్యంలో ఈషా సింగ్ ని సిఎం రేవంత్ అభినందించి, సత్కరించారు.

TGTEL/25/A1132

జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..

# బేగంపేట్ స్మశాన వాటికలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

- సుందరంగా అభివృద్ధి చేస్తే... కనీసం మొక్కలకు నీళ్లు పోసేవాళ్లే లేరు
- స్మశాన వాటికలో అసాంఘిక కార్యక్రమాలు సిగ్గుచేటు
- ప్రకాష్ నగర్ లో ఎమ్మెల్యే రివ్యూ సమావేశం



**కూకట్ పల్లి, జూన్ 17, (జనం వార్త )**
బేగంపేట్ స్మశాన వాటికను బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుందరంగా అభివృద్ధి చేస్తే ప్రస్తుతం కనీసం మొక్కలకు నీళ్లు పోసేవాళ్లే లేరని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట్ డివిజన్ లో పర్యటించి, స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే స్మశాన వాటికలో అసాంఘిక కార్యక్రమాలు జరగడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్మశాన వాటికను అన్ని సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కనీసం మొక్కలకు నీళ్లు పోసి వాళ్లు కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రజలందరికీ ఉపయోగపడే హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. శాంతి భద్రతలు పై దృష్టి సారించకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని అధికారులను హెచ్చరించారు.

**ప్రకాష్ నగర్ లో ఎమ్మెల్యే రివ్యూ సమావేశం**
బేగంపేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ లో ఎస్సి బిసి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాస్థానికంగా నెలకొన్న సమస్యలపై స్థానికులతో, కాలనీ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలపై అసోసియేషన్ సభ్యులు, స్థానికులు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. స్థానికంగా నెలకొన్న వీధిలైట్లు,రోడ్లు డ్రైనేజ్ సమస్యలను స్థానికులు కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బేగంపేట్ డివిజన్ ను మల్కాజిగిరి సర్కిల్ లో కలపడంతో స్థానిక ప్రజలు తీరు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిఎల్ ఓ లకు తగిన గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కును కాపాడుకోవాలని ఆయన స్థానిక ప్రజలు సూచించారు. కొత్తగా పింఛన్ల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఉంటే అర్హులైన నిరుపేదలకు అదే విధంగా చర్యలు తీసుకుంటారని ఆయన హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి,వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్, నాయకులు రాజయ్య, రఘునాథ్, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా డెంటల్ కాలేజ్ ప్రిన్సిపల్ సంచలన నిర్ణయం.. 12 మంది విద్యార్థుల సస్పెండ్




**హైదరాబాద్, జూన్ 17:** నగరంలోని ఉస్మానియా డెంటల్ కాలేజీలో కలకలం రేపిన ర్యాగింగ్ ఉదంతంపై ప్రిన్సిపల్ సర్జీవ్ సింగ్ యాదవ్.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. జూన్ తొమ్మిదో తేదీన కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బీడీఎస్ (దీణా) విద్యార్థులు తమపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారంటూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన కాలేజీ యాజమాన్యం, ఆ రోజే సదరు ఫైనల్ ఇయర్ విద్యార్థులను పిలిపించి గట్టిగా మందలించింది. , యాజమాన్యం హెచ్చరించిన 24 గంటలు తిరగకముందే సీనియర్ విద్యార్థులు మరోసారి ర్యాంకింగ్‌కు పాల్పడ్డారు. నిబంధనలను ఉల్లంఘించి ర్యాగింగ్‌కు పాల్పడిన మొత్తం 12 మంది విద్యార్థులను కాలేజీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సర్జీవ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ.. 'జూనియర్లతో సీనియర్లు ఆల్కహాల్, సిగరెట్లు తెప్పించడంతో పాటూ కూలర్లలో నీళ్లు నింపడం వంటి పనులు చేయిస్తూ వేధించేవారు. ర్యాగింగ్ భయంతో మూడో సంవత్సరం చదువుతున్న కొందరు బాధితులు హాస్టల్ గదుల నుంచి బయటకు రావడానికి కూడా భయపడిపోయారు. ర్యాగింగ్‌కు పాల్పడిన థర్డ్ ఇయర్ విద్యార్థులపై గతంలోనూ ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది డిసెంబర్ 31వ తేదీన హాస్టల్లోని సీసీ కెమెరాలను పగలగొట్టడమే కాకుండా, ఇతర విద్యార్థులను కూడా తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. ఆ సమయంలో వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమవ్వగా, సదరు విద్యార్థులు యాజమాన్యానికి క్షమాపణలు చెప్పి, మరోసారి ఇలాంటి తప్పులు చేయబోమని నమ్మించారు. కానీ, వాళ్ల బుద్ధి మారలేదు.. మరోసారి అదే తరహా ప్రవర్తనతో జూనియర్లను వేధించారు. ఈ క్రమంలోనే 12 మంది విద్యార్థులను సస్పెండ్ చేశాం. అలా చేయడం వల్ల పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల బాధ్యత కూడా ఎంతో ఉంటుందని కాలేజ్ యాజమాన్యం అభిప్రాయం' అని అన్నారు.

## 'సర్' ప్రక్రియలో ముస్లింల ఓట్లే టార్గెట్ చేస్తారు.



**హైదరాబాద్, జూన్ 17 :** 'సర్' ప్రక్రియతో ము స్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపిం చారు. (బుధవారం) గాంధీభవన్‌లో మీడియా తో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచి ంచారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు.తెలుగులో మాట్లాడటం ఇబ్బందిగా ఉంటుంది..తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడు తానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మా ట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉం టుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు.

# ముంచుకొస్తున్న ముప్పు – కొత్త బొగ్గు గనులు వస్తేనే సింగరేణికి మనుగడ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పడిపో తోంది. రోజురోజుకు పడిపోతున్న సింగరేణి ఉత్పత్తి పెను సమస్యగా మారబోతోంది. గత సంవత్సరం కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27) వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని 6 కోట్ల టన్నులకు తగ్గించేసింది. 2025–26లో ఉత్పత్తి లక్ష్యాన్ని తొలుత 7.20 కోట్ల టన్నులు సాధించాలని నిర్దేశించి 6 కోట్లు లక్ష్యం పెట్టుకుని 5.80 కోట్ల టన్నులే సాధించింది.ఇదే తరహాలో ఈ సంవత్సరం కూడా 6 కోట్ల టన్నులే లక్ష్యాన్ని పెట్టుకుంది. 2027–28లో సింగరేణిలో 4 గనులు మూతపడనున్నాయి. కాగా ఈసంవత్సరం 1.25 కోట్ల టన్నుల ఉత్పత్తి నిలిచిపోనుంది. అదే సమయంలో మరో 9 కొత్త గనుల్లో ఉత్పత్తి ప్రారంభిస్తేనే సంస్థ మనుగడ కొనసాగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.కొత్త గనులు ప్రారంభం ఎప్పుడు : కొత్త బొగ్గు గనులపై ఉత్పత్తి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోంది. సింగరేణి కూడా ఇందుకోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. దీనిలో భాగంగా ఈ సంవత్సరం 3, వచ్చే సవంత్సరం మరో 2 కొత్త గనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. నిజానికి ఈ గనులు సంస్థకు కొత్తగా కేటాయించినవి కావు. గతంలోనే ఆయా ప్రాంతాల్లో తవ్వకాలు ప్రారంభించారు. అయితే వాటిని వదిలేయడంతో నేడు వీటిపై కన్నేశారు. గతంలో భూగర్భంలో తవ్వి వదిలేసిన వాటిని ఉపరితల గనులు(ఓసీ)గా మార్చాలని, ప్రస్తుతం నడుస్తున్న ఓసీలకు కొనసాగింపుగా వీటిని ప్రతిపాదించారు.3 గనులకు అనుమతులు :



కొత్త గనులు త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా వీటి అనుమతులు తీసుకునే ప్రక్రియలు వేగవంతం చేయాలని సింగరేణిని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కోరింది. దీంతో సంస్థ యాజమాన్యం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. వీటిలో 3 గనులకు అనుమతులు వచ్చాయి. వీటిలో ఒడిశాలోని నైనీ బ్లాకును ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించారు. అప్పటికే మూతపడ్డ భూగర్భగనుల లోతుల్లో ఇంకా మిగిలి ఉన్న బొగ్గును వెలికితీయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నడుస్తున్న ఉపరితల గనులకు కొనసాగింపు వంటివి కలిపి 8 ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. కొత్త ప్రాజెక్టుల వివరాలివే :కొత్తగూడెంలోని వీకే కోల్ మైన్ బొగ్గు తవ్వకాలు ఆపేసిన గనిలో 19 కోట్ల టన్నుల నిల్వలుజేకే ఓపెన్ కాస్ట్ గని (ఇల్లెందు ఏరియా) – 1.96 కోట్ల టన్నులురామగుండం ఓసీ–1 విస్తరణ ప్రాజెక్టు (రామగుండం–3 ఏరియా) – 18.10 కోట్ల టన్నులుగోలేటి ఓపెన్ కాస్ట్ (బెల్లంపల్లి ఏరియా) – 3.89 కోట్ల టన్నులుఎంవీకే ఓపెన్ కాస్ట్ – 3.03 కోట్ల టన్నులుమణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్‌టెన్షన్ (మణుగూరు ఏరియా) – 4.04 కోట్ల టన్నులుఆర్.కె.పి. ఓసీపీ ఫేజ్–2 (మందమర్రి ఏరియా) – 3.44 కోట్ల టన్నులుపీకే కోల్ మైన్, కొండాపూర్ (మణుగూ రు ఏరియా) – 6.2 కోట్ల టన్నులుసరఫరా కావడం లేదు : ఇటీవల బొగ్గు నిల్వలను ఉద్దేశిస్తూ కేంద్ర విద్యుత్? మండలి ఓ నివేదికను విడుదల చేసింది. దీనిలో భాగంగా దేశంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినంత బొగ్గు థర్మల్ ప్లాంట్లకు సరఫరా కావడం లేదని వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఏపీ, గుజరాత్ ఇలా అనేక రాష్ట్రాల్లోని థర్మల్ కేంద్రాల్లో బొగ్గునిల్వలు కనీస స్థాయికన్నా దారుణంగా పడిపోయాని స్పష్టం చేసింది. జూన్? 13 నాటికి తెలంగాణ విద్యుత్పత్తి సంస్థ (జెన్?కో) ప్లాంట్లలో ఉండాల్సిన కనీస నిల్వ 25.54 లక్షల టన్ను (ఎల్?టీ)లకు గాను 24 శాతం (6.09 ఎల్‌టీ) మాత్రమే ఉంది.

# లంచాలు ఆర్జించే అధికారులపై అవినీతి నిరోధక శాఖ కొరడా


**హైదరాబాద్ :** ప్రస్తుతం కొందరు అధికారులు చాప కింద నీరులా అవినీతికి పాల్పడుతున్నారు. గుట్టుచ ప్పుడు కాకుండా లంచాలు తీసుకుంటూ అక్రమ ంగా ఆస్తులను పోగేసుకుంటున్నారు. ఇలాంటివి అధికమవుతుండటంతో అవినీతి నిరోధకశాఖ వీటిపై దృష్టిసారించింది. గడచిన 13 రోజుల్లోనే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు మూడు నమోదు చేసి అధికారుల చిట్టా బయటపెట్టింది. అక్రమార్కుల పై ఏసీబీ కొరడా ఝుళిపిస్తుండటం తో అంతా అప్రమత్తమవుతున్నారు.నిదర్శనంగా పలు ఘటనలు : అధికారిక లెక్కల ప్రకారం గడిచిన 13 రోజుల్లో ఏసీబీ రూ.36.9 కోట్ల అక్రమార్జనను గుర్తించింది. లంచాలు తీసుకొని దొరికిన వారిలో, ఎవరి ఆస్తిని లెక్కించినా మార్కెట్ విలువ ప్రకారం రూ.100 కోట్లకు పైనే ఉంటుందని తేలింది. కాళేశ్వరం మాజీ ఈఎన్సీలు మురళీధర్‌రావు, భూక్యా హరిరామ్, ఇరిగేషన్ ఈఈ నూనె శ్రీధర్ నుంచి ఇటీవల అనిశాకు చిక్కిన, హైదరాబాద్ మెట్రోవాటర్ బోర్డు జనరల్ మేనేజర్ అనంత లక్ష్మీకుమార్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మర్రి వంశీమోహన్, ఈ నెలలో దొరికిన భుజంగరావు, మోహన్ నాయక్, నరహరిరావుల ఉదంతాలే ఇందుకు నిదర్శనం.లంచాల్లో మొదటి స్థానంలో పోలీసులే : లంచాలు తీసుకొని ఏసీబీకి చిక్కుతున్న వారిని గమనిస్తే అధికంగా ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్న అధికారులే అధికంగా ఉన్నారని తెలుస్తోంది. వీరంతా ప్రజలను లంచాలు ఇవ్వాలని పీడిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ సంవత్సరం ఏసీబీ చేసిన రైడ్లలో పోలీసు అధికారులే ఎక్కువగా ఉన్నారు. అన్యాయం జరిగిందని పోలీసుల దగ్గరకు వెళ్తే, అమాయకుల దగ్గర నుంచే పైసలు లాగుతున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఈ ఏడాది జూన్ 16 వరకు ఏకంగా 14 కేసులు పోలీసులపైనే నమోదు అయ్యాయి. తర్వాత స్థానంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ : పోలీసుల తర్వాత అధికంగా




లంచాలకు పాల్పడుతున్నది రెవెన్యూశాఖ. ప్రతి కుటుంబానికి నిత్య జీవితంలో రెవెన్యూ శాఖతో సంబంధం ఉంటుంది. దీనివల్ల ప్రతి ఒక్కరి దగ్గర ఎంతో కొంత లంచాలు తీసుకొనేందుకే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇక నగరా లు, పట్టణాలు, గ్రామాల్లో పంచాయతీ వ్యవహారాలను చూసేందుకు చాలా వరకు ప్రజలను లంచం అడుగుతున్నారు. ఈ విధంగా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకొని దొరికిన కాడికి దోచుకుంటున్నారు. ఇదంతా అవినీతికి పరాకాష్ఠగా మారింది.అభివృద్ధి పనుల్లో అవినీతి వరద : అక్రమార్జనలో అధికంగా లాగుతుంది మాత్రం అభివృద్ధి పనులు చేయిస్తున్న అధికారులనే తెలుస్తోంది. ఎందుకంటే ప్రభుత్వాలు రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నాయి. ఈ బాధ్యతలు తీసుకున్న అధికారులు అక్రమంగా లబ్ధి పొందుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం నీటిపారుదలశాఖ చేసిన విశ్రాంత ఈఎన్సీ మురళీధర్‌రావు వద్ద రూ.9.42 కోట్లు గుర్తించగా, ఈఈగా పనిచేసిన నూనె శ్రీధర్ వద్ద రూ.7 కోట్లు, కాళేశ్వరం ఈఎన్సీగా పనిచేసిన భూక్యా హరిరామ్ వద్ద రూ.5.26 కోట్ల అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు.రవాణాశాఖలోనూ అధికంగా అక్రమార్జన : రోడ్లు, భవనాల అభివృద్ధి అంటూ అధికారులు అందినకాడికి దోచుకుంటున్నారు. వీటికి సంబంధించిన ఉదంతాలు ఇటీవలి కాలంలో ఎన్నో బయటపడ్డాయి. మహబూబ్‌నగర్ రవాణాశాఖ ఉప కమిషనర్ కిషన్ రూ.12.72 కోట్లు కూడబెట్టినట్లు బయటపడింది. ఈ నెలలో అదనపు ఎస్పీ (సస్పెన్షన్) భుజంగరావు రూ.5.92 కోట్లు, రోడ్లు, భవనాల శాఖ ఈఎన్సీ మోహన్‌నాయక్ రూ.17.94 కోట్ల అక్రమార్జన వెలుగులోకి వచ్చింది. తాజాగా మంగళవారం చిక్కిన ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్ డీడీ సుంకరి నరహరిరావు అక్రమార్జన రూ.13.05 కోట్లుగా తేల్చారు. ఈ ముగ్గురి ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్లో కనీసం రూ.500 కోట్లు ఉంటుంది.దూకుడు పెంచిన ఏసీబీ : ఇలాంటి ఘటనలు అధికమవుతుండటంతో ప్రభుత్వం ఏసీబీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. దీంతో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ క్రమంలో అక్రమార్కుల చిట్టా ఒక్కొక్కటిగా బయటకు వస్తోంది. 2020లో ఈ కేసులు కేవలం 94 నమోదయ్యాయి. గత ఏడాది ఈ సంఖ్య 199కి చేరింది.

## హైదరాబాద్‌లో చెవులు గిల్లుమంటున్నాయి - వేళాపాళా లేకుండా మోత మోగిస్తున్నారు!

**హైదరాబాద్ :** మహా నగరంలో ఒకవైపు వాయు కాలుష్యం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తుండగా, వాహనాల ఇంజిన్లు, హారన్లతో శబ్ద కాలుష్యం కూడా తారాస్థాయికి చేరుతోంది. ప్రధానంగా వన్యప్రాణులను సంరక్షిస్తూ వాటికి నిలయమైన జూపార్క్, ఉన్నత విద్యను అందించే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) లాంటి సున్నితమైన ప్రదేశాల్లో పరిమితికి మించిన శబ్ద కాలుష్యంతో చెవుల్లో మోత మోగుతోంది. ఇక్కడ రాత్రి, పగటి వేళల్లో నిర్ణీత ప్రమాణాలను దాటి కాలుష్యం నమోదవుతోంది.జూపార్క్, హెచ్‌సీయూలతో పాటు చాలా ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంటోంది. ఈ సంవత్సరం జనవరి నుంచి మే వరకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) రియల్‌టైమ్ నాయిస్ మానిటరింగ్ స్టేషన్లకు సంబంధించిన గణాంకాల ద్వారా ధ్వని కాలుష్య ప్రభావిత ప్రాంతాల గురించి తెలుసుకోవచ్చు. ఈ సమస్య హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తీవ్రమవుతోందని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది.ఈ ప్రాంతాల్లో పరిమితికి మించి : వాయు కాలుష్యంతో పాటు అధికమవుతున్న ధ్వని



కాలుష్యం హైదరాబాద్ నగరం సహా పరిసర జిల్లాల్లోని ప్రజారోగ్యానికి, పర్యావరణానికి సవాల్‌గా మారుతోంది. చుట్టుపక్కల నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న తొమ్మిది మానిటరింగ్ సెంటర్లలో నమోదైన గణాంకాలను గమనించగా ఇండస్ట్రియల్ ఏరియాలైన గడ్డపోతారం, జీడిమెట్ల, సనత్‌నగర్‌లలో మాత్రమే శబ్ద కాలుష్యం పరిమితి కంటే కాస్త తక్కువగా ఉంటోంది. ఇక తార్నాక, జూబ్లీహిల్స్, హెచ్‌సీయూ, జేఎన్‌టీయూ, జూపార్క్ తదితర ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల పరిమితులను దాటి సగటున 15 నుంచి 25 డెసిబెల్స్ దాకా అధిక శబ్దాలు నమోదవుతున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



**రాజాపేట, జూన్ 17 :**
రాజాపేట మండలంలోని నమిలే గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని హౌసింగ్ పీడీ లక్క అలివేలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను సందర్శించి పనుల నాణ్యత, నిర్మాణ వేగం, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన హౌసింగ్ పీడీ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# హైడ్రా చట్టానికి అతీతం కాదు.. ప్రైవేటు ఆస్తిలోకి వెళ్లినందుకు కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు సీరియస్

ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు కబ్జాకు గురి కాకుండా.. ఇప్పటికే ఆక్రమించిన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా కు కొన్నిసార్లు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కొన్ని భూములు ప్రభుత్వానికి సంబంధించినవే అని నిరూపించడంలో అధికారులు విఫలం కావడం వల్ల.. అలాంటి భూముల్లోకి హైడ్రా వెళ్లినపుడు.. కొన్నిసార్లు హైకోర్టు మొట్టికాయలు వేస్తోంది. తాజాగా మరో ఘటనలో హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం




వ్యక్తం చేసింది. భూములకు రక్షణ కల్పిస్తూ తాము ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. ప్రైవేటు ఆస్తిలో ప్రవేశించినందుకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై కోర్టు ఆగ్రహించింది. రంగారెడ్డి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట ప్రాంతంలోని సర్వే నంబర్ 1, 2 లో ఉన్న భూమికి సంబంధించిన యజమాన్య స్వాధీన హక్కులను రక్షిస్తూ తాము ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినా.. ప్రైవేట్ ఆస్తిలోకి వెళ్లినందుకు హైడ్రా కమిషనర్ తీరుపై హైకోర్టు మండిపడింది. హైకోర్టు ఉత్తర్వులను హైడ్రా బహిరంగంగా ఉల్లంఘించిందని.. హైడ్రా ప్రత్యేక విభాగంగా భావిస్తున్నట్లు కనిపిస్తోందని తీవ్రంగా వ్యాఖ్యానించింది.కానీ హైడ్రా కూడా చట్టానికి అతీతులు కాదని.. పరిపాలనా వ్యవస్థలో ఒక భాగమేనని కోర్టు స్పష్టం చేసింది. చట్టపరిధిని దాటి వ్యవహరించే అధికారం హైడ్రా అధికారులకు లేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఇక నుంచి ఆ భూమిలోకి ప్రవేశించబోమని హైడ్రా తరఫు లాయర్ కోర్టుకు హామీ ఇవ్వడంతో.. దాన్ని ఉల్లంఘించొద్దంటూ.. కోర్టు హైడ్రా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఆ భూమి ని హైడ్రాపై దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ముగించింది.


TGTEL/25/A1132

జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..

# విద్యార్థులకు నీట్ కటకటలు !

నీట్ ఏ ముహూర్తాన ప్రవేశ పెట్టారో కానీ ఎప్పుడూ సవ్యంగా సాగడం లేదు. ఈ నెల 21 తిరిగి నీట్ నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో పరీక్షాపత్రం సిద్ధం చేసిన వారిని రహస్య ప్రాంతంలో విడిది చేయించారు. వారికి ఫోన్, టివి లాంటివి అందుబాటులో లేకుండా రహస్యంగానే ఉంచారు. గతంలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకున్నప్పుడు ఎక్కడా లోపాలు లేవు. సాఫీగా ఎంసెట్ జరిగింది. మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు సాఫీగా సాగాయి. కానీ ఎప్పుడైతే జాతీయ స్థాయిలో నీట్ ప్రవేశ పెట్టాక గందరగోళం, పేపర్ లీక్‌లు సర్వసాధరణంగా మారింది. తాజాగా మరోమారు పేపర్ లీక్ కావడంతో ఈ నెల 21వ తేదీన తిరిగి పరీక్షను నిర్వహించబోతున్నారు. ఇప్పుడు ప్రధాని కార్యాలయం స్వయంగా పర్యవేక్షించడం చూస్తున్నాం. హెలికాప్టర్లు, విమానాలు, సిఆర్‌పిఎఫ్ బలగాల రక్షణలో పరీక్ష నిర్వహించ బోతున్నారు. నిజానికి పరీక్షకు ప్రిపేర్ అయి గతంలోనే రాసిన అనేకమంది ఇప్పుడు తమ భవిష్యత్ ఎలా ఉంటుందో అన్న గందరగోళంలో పడ్డారు. మానసికంగా వారు ఒత్తడికి గురవుతున్నారు. యూపిపిఎస్సీ పరీక్షను సక్రమంగా నిర్వహిస్తున్నప్పుడు నీట్ పరీక్షను ఎన్‌టిఎ ఎందుకు సరిగా నిర్వహించడం లేదని సుప్రీం కోర్టు గతంలోనే మొట్టి కాయలు వేసింది. నీట్ పరీక్షను పక్కాగా నిర్వహించడంలో విఫలం అయిన ఎన్‌టిఎపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న తీరు సమస్యగా మారింది. ఇకపోతే 21న పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు నీట్-యూజీ పరీక్ష అడ్మిట్‌కార్డుల డౌన్‌లోడింగ్ పక్రియలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అడ్మిట్‌కార్డులు నీట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆ పరీక్షను నిర్వహించే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) ఆదివారం ప్రకటించగానే.. విద్యార్థులు భారీ సంఖ్యలో వెబ్‌సైట్‌ను సందర్శించారు. అయితే, పోర్టల్ తెరుచుకోవటానికి చాలా సమయం పడుతోందని, మధ్యలోనే నిలిచిపోతోందని, టైమ్‌ఔట్ ఎర్రర్స్‌ని చూపిస్తోందని అనేక మంది సోషల్ మీడియాలో పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్షకు మళ్లీ సన్నద్ధం కావటంలో ఇప్పటికే తాము తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉంటే.. ఈ సమస్యలు ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. అడ్మిట్‌కార్డుల విషయంలో ఈ పరిస్థితి ఉంటే.. ఫీజు రిఫండ్ అంశంలోనూ సమస్యలు తలెత్తాయని తెలిపారు. రిఫండ్ కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించిన తర్వాత కూడా.. వివరాలు ఇవ్వలేదంటూ వెబ్‌సైట్‌లో కనిపించిందని పలువురు వెల్లడించారు. మరికొందరు, తమకు తెలియకుండా.. రిఫండ్ అవసరం లేదనే ఆప్షన్‌ను సెలక్ట్ చేశామని, రిఫండ్ కోసం ఈ ఆప్షన్‌ను ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించాలని ఎన్‌టీఏకు విజ్ఞప్తులు చేశారు. అడ్మిట్‌కార్డుల కోసం ప్రత్యామ్నాయ విధానాలను కూడా అందుబాటులో ఉంచాలని, బ్యాంకుఖాతాల ధ్రువీకరణ పక్రియను సులభతరం చేయాలని పలువురు ఎన్‌టీఏకు సూచించారు. కాగా, ఈ ఫిర్యాదులపై ఎన్‌టీఏ సోమవారం స్పందిస్తూ.. విద్యార్థులు భారీ సంఖ్యలో సందర్శించటం వల్ల తమ సర్వర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్దటానికి నిపుణులు పని చేస్తున్నారని పేర్కొంది. ఇప్పటికే 4 లక్షల మంది విద్యార్థులు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపింది. పేపర్ లీకేజీ, తిరిగి పరీక్ష నిర్వహణ నేపథ్యంలో నీట్ విద్యార్థులకు ఫీజును రిఫండ్ చేస్తామని ఎన్‌టీఏ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే అదునుగా.. ఓ సైబర్ నేరస్థుడు రిఫండ్‌ల మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించుకున్నాడు. బిహార్‌లోని గయ జిల్లాకు చెందిన 19 ఏళ్ల నవీన్ యాదవ్ అనే వ్యక్తి నీట్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 150 మంది విద్యార్థుల అకౌంట్లను హ్యాక్ చేశాడు. రిఫండ్ కోసం ఆయా విద్యార్థులు ఇచ్చిన బ్యాంకు ఖాతాల వివరాల స్థానంలో తన బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేశాడు. తద్వారా ఒక్కో



విద్యార్థికి రూ.1700 చొప్పున వచ్చిన రిఫండ్ మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించాడు. దీనిపై ఓ విద్యార్థి తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేయగా..

అసలు విషయం బయటపడింది. నవీన్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు, నీట్ రీఎగ్జామ్ ప్రశ్నపత్రాలను అమ్ముతామంటూ విద్యార్థులు, తల్లిదండ్రులతో బేరసారాలు సాగిస్తున్న రాజస్థాన్‌కు చెందిన సుమేర్‌సింగ్ మీనా, ఆకాశ్‌మీనా అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. టెలిగ్రాం ఛానళ్ల ద్వారా వీరు నీట్ ప్రశ్నపత్రాల గురించి ప్రచారం చేశారని, రూ.1.5 కోట్ల మేర లావాదేవీలు జరిపారని వెల్లడైంది. ఇదిలావుంటే ఈ గందరగోళం నేపథ్యంలో ఒక పరీక్ష నిర్వణకు ఇంతగా హంగామా ఎందుకని తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు, విశ్రాంత పోలీస్ అధికారి అన్నామలై ప్రశ్నించారు. పోలీసులు, హెలికాప్టర్ల వినియోగం వంటివన్నీ చేయడం, ప్రధాని కార్యాలయం సమీక్షించడం వంటివి వైఫల్యాలను ఎత్తి చూపుతున్నాయని అన్నారు. నీట్ పరీక్ష విషయంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యాలపై సమీక్షించాలి. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనుసరిస్తున్న తీరుగా పటిష్టం చేయాలి. లేదా నీట్‌ను ఎత్తివేయడం మంచిది..

# ఎల్‌నినో ప్రభావంతో మళ్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు

## నైతురు ప్రవేశించినా కురియని చినుకులు

## మరో వారంపాటు ఇదే పరిస్థితి ఉంటుందన్న ఐఎండి

**న్యూఢిల్లీ,జూన్17:** ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. తెలంగాణలో వచ్చే నాలుగు రోజుల పాటు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నైరుతి రుతుపవనాలు దేశంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నప్పటికీ కనీసం మరో వారం రోజులపాటు విస్తృతమైన వర్షపాతం తక్కువగానే ఉండే అవకాశం ఉంది. జూన్ 23 ప్రాంతంలో పరిస్థితులు మెరుగుపడటం ప్రారంభమయ్యే వరకు వర్షాలు అంతంత మాత్రంగానే ఉంటాయని వాతావరణ పరిస్థితులు సూచిస్తున్నాయి. భారత్‌లోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో రుతుపవనాల కదలిక సాంకేతికంగా కొనసాగుతున్నప్పటికీ వర్షాలను కురిపించే ఆ వ్యవస్థ అసాధారణంగా బలహీనంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. జూన్ 15 నుంచి జూన్ 21 మధ్య రుతు పవనాల కార్యకలాపాలు పెద్దగా చురుకుగా ఉండకపోవచ్చని అంచనా. దీనివల్ల దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పడిన వర్షపాత లోటు మరింత కొనసాగే అవకాశం ఉంది. రానున్న వారంలో విస్తృతమైన రుతుపవన వర్షాలకు బదులుగా ప్రధానంగా దక్షిణ భారతదేశంలో స్థానిక ఉరుములతో కూడిన వర్షాల ద్వారానే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దు ప్రాంతాలు, అలాగే తూర్పు కనుమల్లో తరచుగా ఉరుములతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.





దీనివల్ల అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు, మెరుపులు, బలమైన గాలులు సంభవించే అవకాశం ఉంది. ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 9-10 రాష్ట్రాలపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని.. ఆ రాష్ట్రాల్లోని జిల్లా అధికారులు, వ్యవసాయ సంస్థలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల కోసం ముందస్తు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేయటం, పత్తి, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచటం, రైతులకు శాస్త్రీయ సలహాలు అందేలా చూడటంపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఖరీఫ్ 2026 సన్నాహకాలపై మంగళవారం సమీక్ష సమావేశానికి కేంద్ర మంత్రి చౌహాన్ అధ్యక్షత వహించారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో ముందస్తు అత్యవసర ప్రణాళికల ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

# నేటినుంచి శుభముహూర్తాలు

## మోగనున్న పెళ్లి బాజాలు

## పశ్చిమాసియా యుద్ధంతో పెరిగిన ఖర్చులు

**విజయవాడ,జూన్17:** తెలుగు లోగిళ్లల్లో పెళ్లి బాజాల సందడి మొదలైంది. గత నెలన్నర రోజులుగా అధిక జ్యేష్ఠ మాసాల వల్ల ఆగిపోయిన శుభకార్యాల హడావుడి ఇప్పుడిప్పుడే ఊపందుకుంటోంది. జూన్ 15 నుంచి నిజ జ్యేష్ఠ మాసం ప్రవేశించడంతో పెళ్లిళ్ల హడావుడి షురూ అయ్యింది. జూన్ 18 నుంచి జులై 9 వరకు మాత్రమే పరిమితంగా శుభ ముహూర్తాలు ఉన్నాయి. ఆ తర్వాత మళ్లీ జులై 15 నుంచి ఆషాఢమాసం, గురుమూఢం మొదలై ఆగస్టు 15 వరకు బ్రేక్ పడనుంది. తిరిగి శ్రావణ మాసం వస్తేనే గానీ మళ్లీ శుభకార్యాలు జరగవు. ఈ కాస్త గ్యాప్‌లోనే పెళ్లిళ్లు కానిచ్చేయాలని అందరూ ఒకేసారి ప్రయత్నిస్తుండటంతో మార్కెట్లో విపరీతమైన పోటీ ఏర్పడింది. సమయం తక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని పురోహితులు, ఫంక్షన్ హాళ్ల యజమానులు, డెకరేటర్లు అందరూ డిమాండ్‌ను బట్టి రేట్లు పెంచేస్తున్నారు. అయితే, ఈ సంతోషాల వెనుక పెళ్లి పెద్దలకు ఒక పెద్ద బ్జడెట్ సవాల్ ఎదురవుతోంది. ప్రస్తుతం చేతిలో ఉన్న సమయం చాలా తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. మరోవైపు అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం తెలుగు లోగిళ్ల పెళ్లిళ్లపై గట్టిగానే పడుతోంది. యుద్ధ వాతావరణం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు,



వాహనాల కిరాయిలు భారీగా పెరిగాయి. అలాగే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదలను సాకుగా చూపిస్తూ క్యాటరింగ్ నిర్వాహకులు ప్లేటు ధరలను పెంచేశారు. సమాజంలో హోదా కోసం కనీసం పాతిక రకాల వంటకాలతో విందు వడ్డించడం రివాజుగా మారడంతో, ఇప్పుడు ప్లేటు ధర కనీసం రూ.500 దాటుతోంది. వీటన్నింటికీ మించి మధ్యతరగతి, పేద కుటుంబాలకు పెళ్లిలో అత్యంత కీలకమైన బంగారం కొనుగోలు భారంగా మారింది. సాంప్రదాయం ప్రకారం మంగళసూత్రాలు, గొలుసు, కమ్మలు, గాజులు వంటి కనీస అవసరాల కోసమే 5-6 తులాలు కొనాల్సి వస్తోంది. ఏడాది క్రితంతో పోలిస్తే పసిడి ధరలు విపరీతంగా పెరగడం వల్ల, కేవలం బంగారం కొనుగోలుకే ఇప్పుడు రూ.7-8 లక్షలు అవుతోంది.

# గ్యాస్ వినియోగదారులకు మెలిక

## 30లోగా కెవైసీ, బయోమెట్రిక్ చేసుకోవాలి

**న్యూఢిల్లీ,జూన్17:** వంటగ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉజ్వల పథకం లబ్దిదారులతో పాటు సబ్సిడీ పొందుతున్న సాధారణ గ్యాస్ వినియోగదారులు కూడా జూన్ 30 లోగా తమ బయోమెట్రిక్ పక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ గడువులోగా బయోమెట్రిక్ పూర్తి చేయని వారి ఖాతాల్లో సబ్సిడీ జమ కాకుండా నిలిపివేయనున్నారు. ఏడాదిగా ఈ-కేవైసీ పక్రియ కొనసాగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడంతో ఈ నెల 30లోపు పూర్తి చేయాలని కేంద్రం నిర్దేశించింది. ఒకవేళ జూన్ 30 గడువు దాటిన తర్వాత బయోమెట్రిక్ పూర్తి చేసుకుంటే.. ఆ తేదీ తర్వాత తీసుకునే సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. గడువు ముగిసిన రోజు నుంచి బయోమెట్రిక్ పూర్తయ్యే మధ్య కాలంలో తీసుకునే సిలిండర్లపై సబ్సిడీని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని కేంద్రం తన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మే 18న జారీ చేసిన ప్రకటన ప్రకారం.. బయోమెట్రిక్ పక్రియ పూర్తి కాలేదనే నెపంతో




వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల సరఫరాను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదు. అయితే, క్షేత్రస్థాయిలో అందుతున్న సమాచారం ప్రకారం.. బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి సిలిండర్ల డెలివరీని ఆలస్యం చేయాలని లేదా నిలిపివేయాలని ఆయిల్ కంపెనీల నుంచి గ్యాస్ డీలర్లకు అనధికారిక ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడంతో, ఇటీవల జూన్ 7న సిలిండర్ ధరను రూ.29 మేర పెంచారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సబ్సిడీ లేని గృహోపయోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.994 పలుకుతోంది. కేంద్రం ఉజ్వల పథకం కింద ప్రతి సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ ఇస్తుండగా, మిగిలిన అర్హులైన సాధారణ వినియోగదారుల బ్యాంక్ ఖాతాల్లో స్వల్ప మొత్తంలో సబ్సిడీ జమ అవుతోంది. మరోవైపు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. రాష్ట్రంలో సుమారు 1.26 లక్షలకు పైగా క్రియాశీలక గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోని వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోనున్నాయి. గ్యాస్ కనెక్షన్ తీసుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయని వారు వెంటనే తమ పరిధిలోని గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఈ పక్రియను పూర్తి చేసుకోవాలి. జూన్ 30 లోగా ఈ పని పూర్తి చేసుకుంటేనే ఎలాంటి అంతరాయం లేకుండా సబ్సిడీ డబ్బులు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయి. గ్యాస్ కనెక్షన్లను ఆధార్‌తో అనుసంధానం చేయడంతో పాటు ముఖ గుర్తింపు, వేలిముద్రలు లేదా ఐరిస్ వంటి మూడు విధానాలతో ఎల్‌పీజీ వినియోగదారుల ఈ-కేవైసీని పూర్తి చేయనున్నారు. ఈ పక్రియ కోసం వినియోగదారులే నేరుగా ఆయిల్ కంపెనీల మొబైల్ యాప్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చు. గ్యాస్ ఏజెన్సీల డీలర్ల వద్ద ఈ-కేవైసీ పూర్తి చేసేందుకు కూడా అవకాశం కల్పించారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలోనే ఈ పక్రియను పూర్తి చేస్తున్నాయి.

TGTEL/25/A1132

మనవాణికి

జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..

# భారత్ ఆల్ టైమ్ రికార్డ్‌– రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రూ. 1.78 లక్షల కోట్లు

**న్యూ ఢిల్లీ :** భారత రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఆత్మ నిర్భర్ భారత్ పిలుపుతో దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఉత్పత్తుల విలువ ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లకు చేరుకుంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం. అంటే ఆల్ టైమ్ రికార్డుగా చెప్పొచ్చు. ఈ విషయాన్ని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 15.6 శాతం ఎక్కువ. 2020-21 ఆర్థిక సంవత్సరంతో చూస్తే అంటే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో 110 శాతం వృద్ధి నమోదు చేసింది.రక్షణ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం దేశీయంగా తయారీ ఒకప్పటితో పోలిస్తే విపరీతంగా పెరగడం, ప్రైవేట్ రంగం భాగస్వామ్యం మరింత విస్తరించడం, రక్షణ ఎగుమతులు గణనీయంగా పెరగడం ఈ భారీ వృద్ధికి దోహదపడింది. ఇవే ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. భారత రక్షణ



రంగం సాధించిన ఘనతపై మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఉత్పత్తి ప్రతి ఏటా సరికొత్త శిఖరాల్ని అధిరోహిస్తుందని వ్యాఖ్యానించారు. '2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ ఉత్పత్తి రూ. 1.78 లక్షల కోట్లకు చేరడం దేశ రక్షణ రంగ బలానికి నిదర్శనం.' అని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిరంతర విధానపరమైన మద్దతు, కొత్త ఆవిష్కరణలతో రానున్న రోజుల్లో రక్షణ రంగం మరింత వేగంగా దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి రక్షణ ఉత్పత్తిలో ప్రైవేట్ కంపెనీల పాత్ర మరింత పెరిగింది. మొత్తం రక్షణ రంగం ఉత్పత్తుల్లో 76 శాతం ప్రభుత్వ రంగ సంస్థల వాటానే. 24 శాతం వాటా ప్రైవేట్ రంగ కంపెనీలది. ఇక ఇందులో ప్రైవేట్ రంగ ఉత్పత్తి విలువ సుమారు రూ. 42 వేల కోట్లుగా ఉంది. గతేడాది 22 శాతంగా ఉన్న ఈ వాటా ఈసారి 24 శాతానికి చేరింది. దీంతో భారత రక్షణ రంగంలో ప్రైవేట్ కంపెనీల ప్రాధాన్యం పెరుగుతున్నట్లు సూచిస్తోంది.రికార్డు స్థాయికి రక్షణ ఎగుమ తులుభారత్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తితో పాటు ఎగుమతుల్లోనూ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు రూ. 38,424 కోట్లకు చేరి జీవన కాల గరిష్ఠాల్ని నమోదు చేశాయి. భారతదేశంలో తయారైన ఆయుధాలు, రక్షణ పరికరాలు, సాంకేతికతపై విదేశాల నమ్మకం పెరుగుతుందనేందుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.గత కొన్నేళ్లలో చూస్తే 2013-14 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 43,746 కోట్లుగా ఉండగా అక్కడి నుంచి ప్రస్తుతం 4 రెట్లు పెరిగింది. 2020-21 లో రూ. 84,643 కోట్లుగా ఉండగా.. అక్కడితో డబుల్ అయింది. 2024-25 లో రూ. 1.54 లక్షల కోట్లు, 2025-26 లో రూ. 1.78 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది రక్షణ రంగం ఎదుగుదలను సూచిస్తోంది.భారత రక్షణ ఉత్పత్తి పెరగడం వల్ల విదేశీ ఆయుధాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. దేశీయ భద్రత మరింత బలోపేతం అవుతుంది. దేశీయంగా పరిశ్రమలకు ఉద్యోగ అవకాశాలు పెరుగు తాయి. ఎగుమతులు పెరగడం వల్ల విదేశీ మా రక ద్రవ్యం లభిస్తుంది. అత్యాధునిక సైనిక సాం కేతికత మన దేశంలోనే అభివృద్ధి చెందుతుంది.

## ఫిరాయింపు గ్రూపులను గుర్తించొద్దు.. ఓం బిర్లాకు ఉద్ధవ్ శివసేన లేఖ

**న్యూఢిల్లీ:** పార్టీ ఎంపీల ఫిరాయింపులను అడ్డుకునేందుకు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) లాంఛనంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు బుధవారంనాడు లేఖ రాసింది. పార్లమెంటులో శివసేన యూబీటీ మాత్రమే అధికారిక గుర్తింపు కలిగిన పార్టీ అని ఆ లేఖలో తెలియజేసింది. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదేశాల మేరకు స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా సమాచారం ఇచ్చినట్టు పార్టీ ఎంపీ, పార్లమెంటరీ నేత అరవింద్ సావంత్ తెలిపారు. శివసేన యూబీటీతో అనుబంధం కలిగిన ఏ చీలక వర్గానికి కానీ, తిరుగుబాటు వర్గం లేదా స్వతంత్ర గ్రూపునకు ఎలాంటి గుర్తింపు, హోదా, సౌకర్యం, ప్రత్యేక హక్కులు, గుర్తింపు ఇవ్వరాదని ఆ లేఖలో స్పీకర్‌ను కోరినట్టు చెప్పారు. ప్రత్యేక హోదా కోరుతూ ఎవరైనా స్పీకర్‌ను ఆశ్రయిస్తే ముందుగా శివసేన (యూబీటీ) వాదన వినకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని ఆ లేఖలో అరవింద్ సావంత్ కోరారు. పార్టీ ఫిరాయింపు నిబంధలను తెలియజేసే రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ కింద లీగల్ రెమెడీ పొందే హక్కు తమకు ఉంటుందని అన్నారు. ఉద్ధవ్ ఠాక్రే పార్టీకి చెందిన తొమ్మిది మంది ఎంపీల్లో ఏడుగురు పార్టీ ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది.ఢిల్లీకి చేరుకుంటున్న రెబల్స్'ఆపరేషన్ టైగర్' పేరుతో ఫిరాయింపుల పర్వం నడుస్తోందని, ఇందులో భాగంగా ఏడుగురు శివసేన యూబీటీ ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే నివాసంలో బుధవారంనాడు కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఇద్దరు ఎంపీలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. మరో నలుగురు ఈరోజు ఢిల్లీకి చేరుకుంటారని తెలుస్తోంది. స్పీకర్ ఓం బిర్లాను కలుసుకునే ముందు వీరంతా శ్రీకాంత్ షిండే నివాసంలో సమావేశమయ్యే అవకాశం ఉంది.



## పార్టీ మారాలనుకుంటే రాజీనామా చేయండి

**న్యూఢిల్లీ:** శివసేన (యూబీటీ) చీలిపోనుందంటూ వస్తున్న ఊహాగానాలపై ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్ రౌత్ ఘాటుగా స్పందించారు. మరో పార్టీలోకి చేరాలనుకున్న ఏ ఎంపీ అయినా మొదట పార్టీ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. బుధవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో రౌత్ మాట్లాడుతూ, పార్టీ లోక్‌సభ సభ్యుల గెలుపు కోసం నాయకత్వం, పార్టీ కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించారని గుర్తు చేశారు. పార్టీ గుర్తు పైన, ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వం కింద పోటీ చేసి ఎన్నికైన ఎంపీలు పార్టీలో ఉండలేమని భావిస్తే పదవుల నుంచి దిగిపోవాలని అన్నారు. శివసేన (యూబీటీ)కి తొమ్మిది మంది ఎంపీలు ఉండగా, అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజాభౌ వాజేలు మాత్రమే మీడియా



సమావేశంలో పాల్గొన్నారు.పార్టీ వైఖరిని సంజయ్ రౌత్ వివరిస్తూ, శివసేన (యూబీటీ) విప్ అమల్లో ఉందని, పార్టీ గుర్తింపు, హక్కులకు సంబంధించిన న్యాయపోరాటం కొనసాగుతుందని చెప్పారు. తాజా పరిణామాలపై లోక్‌సభ స్పీకర్‌కు తాము లేఖ కూడా రాసినట్టు చెప్పారు. జూన్ 14న పార్టీ ఎంపీల సమావేశం జరిగిందని, కొందరు నేరుగా హాజరైతే మరికొందరు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారని చెప్పారు.

## టెలిగ్రామ్ పిటిషన్‌పై అత్యవసర విచారణకు అంగీకరించిన ఢిల్లీ హైకోర్టు!

**న్యూఢిల్లీ, జూన్ 17:** ప్రముఖ సోషల్ మీడియా మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' భారత ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టు మెట్లెక్కింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'నీట్' పరీక్షల లీకేజీ వ్యవహారాలు, అవకతవకల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్ యాప్‌పై తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ టెలిగ్రామ్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది.కేంద్రం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయం వల్ల భారతదేశంలోని కోట్లాది మంది వినియోగదారులతో పాటు తమ వ్యాపార ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని టెలిగ్రామ్ యాజమాన్యం తమ పిటిషన్‌లో




పేర్కొంది. ఈ నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ అత్యవసరంగా విచారించాలని కోర్టును అభ్యర్థించింది. టెలిగ్రామ్ సంస్థ అభ్యర్థనను పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరిపేందుకు అంగీకరించింది.వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ) ఎగ్జామ్ ప్రశ్నాప త్రాల లీకేజీ, సమాధానాల కీ ల సర్క్యులేషన్ వంటివి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానళ్ల ద్వారానే పెద్ద ఎత్తున సాగాయనే ఆరోపణలు వచ్చాయి. దర్యాప్తు సంస్థల నివేదికలు, అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఐటీ శాఖ ఈ తాత్కాలిక నిషేధాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది.గత కొన్ని రోజులుగా ప్రశ్నపత్రాల లీకేజీ ముఠాలు, అక్రమార్కులు విద్యార్థులను ఆకర్షించడానికి, రహస్య సమాచారాన్ని చేరవేయడానికి ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ కలిగిన టెలిగ్రామ్‌ను వేదికగా చేసుకుంటున్నార నే ఫిర్యాదులు పెరిగాయి. ఈ నేపథ్యంలో కోర్టు విచారణలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వాదనలు వినిపిస్తుంది. ఢిల్లీ హైకోర్టు టెలిగ్రామ్‌కు ఊరటనిస్తుందా లేదా అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

## స్టాలిన్‌కు షాక్ ఇచ్చిన టీవీకే నేత.. 48 గంటల్లో క్షమాపణలు చెప్పాలంటూ లీగల్ నోటీసు

**చెన్నై:**తమిళనాడు రాజకీయాల్లో మరోసారి రగడ మొదలైంది. అధికార పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేత ఆధవ్ అర్జున్.. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డీఎంకే ఐటీ విభాగానానికి లీగ్ నోటీసు జారీ చేశారు. డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో తన పేరు తీసుకొస్తూ తప్పుడు ప్రచారం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆధవ్ అర్జున్ నోటీసులు జారీ చేశారు. స్టాలిన్, డీఎంకే ఐటీ విభాగం 48 గంటల్లో తనకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అర్జున్ పంపిన నోటీసులో పేర్కొన్నారు.డ్రగ్స్ కేసులో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) తాజాగా జాన్ బ్రిట్టో అనే వ్యక్తి అరెస్టు చేసింది. ఈ కేసులో జాన్ బ్రిట్టో అనే వ్యక్తికి, తనకు సంబంధాలు ఉన్నట్లు డీఎంకే సోషల్ మీడియా వర్గాలు తప్పుడు ప్రచారం చేశాయని ఆధవ్ అర్జున్ అన్నారు. ఎలాంటి ఆధారాలు



లేకుండానే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని, దాంతో తన పరువుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు.డీఎంకే సోషల్ మీడియా చేసిన తప్పుడు ప్రచారంతో తాను మానసిక వేదనకు కూడా గురయ్యానని నోటీసులో పేర్కొన్నారు. క్షమాపణలతో పాటు తన పరువుకు నష్టం కలిగించినందుకు రూ. కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో నోటీసుకు స్పందించకపోతే స్టాలిన్‌తో పాటు ఆరోపణలు చేసిన వారిపై కోర్టును ఆశ్రయిస్తానని ఆధవ్ అర్జున్ స్పష్టం చేశారు. తమిళనాడు రాజకీయాల్లో ఈ పరిణామం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే డీఎంకే, ప్రతిపక్షాల మధ్య రాజకీయ పోరు కొనసాగుతుండగా.. తాజాగా ఈ వివాదం కోర్టు వరకు డీఎంకే, ప్రతిపక్షాల మధ్య రాజకీయ పోరు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆధవ్ అర్జున్ నోటీసులపై ఇప్పటి వరకు డీఎంకే లేదా స్టాలిన్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. 2026 తమిళనాడు ఎన్నికల్లో ఆధవ్ అర్జున్ చెన్నైలోని విల్లవాక్కం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీవీకే తరఫున 17 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.

## చీలిక దిశగా సమాజ్‌వాదీ పార్టీ.. బాంబు పేల్చిన యూపీ మంత్రి

**లక్నో:** పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలో రాజకీయ పునరేకీకరణలు, ఫిరాయి ంపుల పర్యంపై చర్చ జరుగుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్ మంత్రి, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ చీఫ్ ఓం ప్రకాష్ రాజ్‌భర్ బాంబు పేల్చారు. యూపీలోని సమాజ్‌వాదీ పార్టీ త్వరలో చీలిపోనుందని చెప్పారు. 'మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌ను మరిచి పోండి. సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉంది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలిపారు. 'సమాజ్‌వాదీ పార్టీ చీలిపోనుంది. రామ్ గోపాల్ యాదవ్ ఒక లేఖను కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు అందజేశారు. గనుల కుంభకో ణం, గోమతి రివర్ ఫ్రంట్ కుంభకోణం వెనుకనున్న సూత్రధారులు ఎవరో యూపీలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఉచ్చు బిగుస్తున్న కొద్దీ సమాజ్‌వాదీ పార్టీ ఆందోళనకు గురవుతోంది' అని రాజ్‌భర్ తెలిపారు. ఇక మహారాష్ట్ర, బెంగాల్‌ను మరిచిపోవచ్చని, సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. 2027లో జరుగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార కూటమి, విపక్ష కూటమి తమ వ్యూహాలకు పదును పెడుతున్న తరుణంలో రాజ్‌భర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



## హెజ్బొల్లా సంగతి సిరియాకు వదిలేయండి



**న్యూఢిల్లీ:** లెబనాన్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. అక్కడ హెజ్బొల్లాను ఎదుర్కోవడంలో సిరియా అంతకన్నా మెరుగ్గా వ్యవహరిస్తుందని ట్రంప్ ఇజ్రాయెల్‌కు చురకలు అంటించారు. అమెరికా లేకపోతే ఇజ్రాయెల్ లేదు. నెతన్యాహు బాధ్యతగా వ్యవహరించాలి' అని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ఖతార్ ఎమిర్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ ఇరాన్ మద్దతు గల ఉగ్రవాద గ్రూపు హెజ్బొల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేపట్టిన సైనిక చర్య ఇరాన్‌తో శాంతి చర్చలకు విఘాతం కలిగించిందని అన్నారు.ఇతరులందరినీ చంపకుండా ఇజ్రాయెల్ ఆ పని చేయలేదు కాబట్టి సిరియానే ఆ పని చేయాలి అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇజ్రాయెల్‌కు సిరియా చిరకాల శత్రువు అన్న విషయం ట్రంప్‌నకు బాగా తెలుసు. అమెరికా, ఇరాన్ ప్రాథమిక శాంతి ఒప్పందానికి అంగీకరించిన ఒకరోజు తర్వాత వచ్చిన ఈ వ్యాఖ్యలు ఇజ్రాయెల్‌ను విమర్శించే ఉద్దేశంతోనే చేసినట్లు కనిపిస్తున్నది. ఈ ఒప్పందంలో లెబనాన్‌లో సైనిక కార్యకలాపాలు ముగించడం కూడా ఉన్నట్లు ఇరాన్, పాకిస్థాన్ వాదిస్తుండగా ఇజ్రాయెల్‌కు ఇది తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నది.బీరుట్‌పై చేసిన దాడి తనకు నచ్చలేదని ఆదివారం ఇజ్రాయెల్‌కు చెప్పానని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్ చాలాకాలంగా హెజ్బొల్లాతో పోరాడుతున్నది.

## 'ప్రతిపక్ష నేతలను ఎన్‌డీఏలోకి లాగేందుకు ప్రయత్నాలు' అమిత్ షాపై కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ, జూన్ 17:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై కాంగ్రెస్ విమ ర్శలు గుప్పించింది. రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమికి ప్రతీకారంగా ప్రతిపక్షాలపై దాడిచేయ టంతోపాటు ప్రజాస్వామ్యాన్ని ఆయన ధ్వంసం చేస్తున్నారని ఆరోపించింది. రెండేళ్ల క్రితం బీజేపీ-వ్యతిరేక అజెండాతో ఎన్నికైన వారిని ప్రలోభాలకు గురిచేసి ఎన్‌డీఏ వైపు ఆకర్షిస్తు న్నారని విమర్శించింది. పార్టీ ఫిరాయించేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలు దిగ్భ్రాంతికి గురిచేస్తున్నా యని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'మ్యూచువల్ ఫండ్స్ తరహా రాజకీయ వ్యూహం 'ప్రతిపక్ష నేతలను ఆకర్షించేందుకు అనుసరిస్తున్న వ్యూహాన్ని జైరాం రమేశ్ "మ్యూచువల్ ఫండ్స్"తో పోల్చారు. ఎవరిని పార్టీలోకి తీసుకురావాలనుకుంటే వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రయోజ



నాల కోసం సాగుతున్న చర్య అని విమర్శించారు. అమిత్ షా రాజకీయ వ్యూహాలకు హద్దులు లేవని, అయితే చివరికి ఆయన లక్ష్యం నెరవేరదని స్పష్టం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఊహాగానాలు, ఉద్ధవ్ వర్గం మరోసారి చీలనుందని వార్తలు వస్తోన్న నేపథ్యంలో జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.మహా రాజకీయాల్లో ఉత్కంఠమహారాష్ట్రకు చెందిన ఎంపీలను కొనుగోలు చేసేందుకు రూ.15 కోట్ల అడ్వాన్స్ చెల్లిస్తున్నారనే సమాచారం తనకు అందిందని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ వ్యవహారం షాకింగ్‌గా, అసహ్యకరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో శివసేన (యూబీటీ)కు చెందిన కొందరు లోక్‌సభ సభ్యులు అధికార శివసేనలో చేరే అవకాశాలపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అధికార శివసేన నేత ప్రతాప్ సర్నాయక్ కూడా అసంతృప్త నేతలకు స్వాగతం పలుకుతామని సంకేతాలు ఇవ్వడంతో ఈ ప్రచారం మరింత బలపడింది.ఎంపీలకు విప్?ఇదిలా ఉండగా శివసేన (యూబీటీ) వర్గాలనికి చెందిన కొందర౦ు లోక్‌సభ ఎంపీలు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు పార్టీ ఫిరాయింపు ప్రచారం మధ్యే శివసేన (యూబీటీ) వర్గం తమ ఎంపీలకు విప్ జారీచేసింది. దిల్లీలో జరిగే సమావేశానికి హాజరుకావాలని సూచించింది. కొందరు ఎంపీలు ఏక్‌నాథ్ శిందే వర్గంలో చేయనున్నారనే ప్రచారం మధ్య ఉద్ధవ్ వర్గం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశానికి హాజరుకాని ఎంపీలపై అనర్హత వేటువేసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన 9మంది లోక్‌సభ ఎంపీల్లో ఆరేడు మంది ఎంపీలు పార్టీ మారనున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. 2022లో ఏక్‌నాథ్ శిందే నాయకత్వంలోని 39మంది ఎమ్మెల్యేలు, కొందరు ఎంపీలు తిరుగుబాటు చేశారు. దీంతో ప్రస్తుతం శివసేన (యూబీటీ) ఎంపీలు నిజంగానే శిందే వర్గంలో చేరతారా? లేక ఇది కేవలం రాజకీయంగా ఒత్తిడి సృష్టించే ప్రయత్నమేనాసమావేశాల తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవైపు ఎంపీల ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడం, కీలక నేతలు దిల్లీలో మకాం వేయడం, వరుస భేటీలు మహారాష్ట్ర రాజకీయాల్లో ట్విస్ట్‌కు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

## రోడ్డు ప్రమాద బాధితులను చూసి చలించిపోయిన హోం మంత్రి అనిత

**అనకాపల్లి, జూన్ 17:** ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాద బాధితులను చూసి చలించిపోయిన హోం మంత్రి.. వారికి సపర్యలు చేయడంతో పాటు వెంటనే ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. రెండేళ్ల ఎన్డీఏ పాలన విజయోత్సవ సభలో పాల్గొనేందుకు (బుధవారం) ఉదయం నక్కపల్లిలోని తన నివాసం నుంచి అనకాపల్లికి అనిత బయలుదేరారు. మార్గమధ్యంలో ఎలమంచిలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని చూసి వెంటనే తన కాన్వాయ్‌ను ఆపించి బాధితులకు సహాయం అందించారు.ఎలమంచిలి సమీపంలో ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురికావడంతో ఓ యువతి, యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపై గాయాలతో బాధపడుతున్న వారిని చూసిన హోంమంత్రి అనిత చలించిపోయారు. వెంటనే అక్కడకు చేరుకుని గాయాలైన వారికి సపర్యలు చేశారు.



అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి సమీపంలోని ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వైద్యులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి అనిత.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితుల పట్ల హోంమంత్రి అనిత చూపిన చొరవ, మానవత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఖేల్ రత్నాలు – ఏపీ ఖాకీల పతకాల రికార్డు

**అమరావతి:** రాష్ట్ర పోలీసులు ప్రజలకు భద్రతను కల్పించ డంలోనే కాకుండా, జాతీయ స్థాయి పోటీల లోనూ తమ సత్తాను చాటారు. 'ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్'లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ క్రీడా కారులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్రానికి మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. బ్యాడ్మింటన్, వెయిట్‌లిఫ్టింగ్, జూడో విభాగాలతో పాటు 'పోలీస్ డ్యూటీ మీట్'లో మొత్తం 39 పతకాలను సాధించడం ద్వారా వారు పోలీస్ శాఖకు గర్వ కారణంగా నిలిచారు.యోగా విభాగంలో 17 పతకాలు : హరియాణా పోలీసుల ఆధ్వర్యంలో మే 23 నుంచి 27 వరకు హరియాణాలోని మధుబన్‌లో జరిగిన 3వ 'ఆల్ ఇండియా పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్' (ఇందులో యోగా, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ ఉన్నాయి) పోటీలలో ఏపీ పోలీస్ క్రీడాకారులు 4 స్వర్ణ, 12 రజత, 1 కాంస్య పతకంతో సహా మొత్తం 17 పతకాలను గెలుచుకుని తమ సత్తాను చాటారు. విశేషమేమిటంటే, ఈ పతకాలన్నీ



యోగా విభాగంలోనే సాధించారు. అలాగే ఉత్తరప్రదేశ్ పోలీసుల ఆధ్వర్యంలో మే 9 నుంచి 13 వరకు లక్నోలో జరిగిన 2వ 'ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ క్లస్టర్' (ఇందులో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ ఉన్నాయి) పోటీలలో, ఏపీ పోలీస్ జట్టు 2 స్వర్ణ, 2 రజత, 6 కాంస్య పతకాలతో సహా మొత్తం 10 పతకాలను కైవసం చేసుకుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీ పడుతూ, ఏపీ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో మొత్తం 10 పతకాలను సాధించింది.రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు : ఇందులో టేబుల్ టెన్నిస్‌లో నాలుగు కాంస్య పతకాలు, అలాగే బ్యాడ్మింటన్‌లో రెండు స్వర్ణ, రెండు రజత, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి. మార్చి 29 నుంచి ఏప్రిల్ 3, 2026 వరకు నాగ్‌పూర్‌లో జరిగిన జాతీయ స్థాయి 'పోలీస్ డ్యూటీ మీట్'లో కూడా వారు నాలుగు రజత పతకాలను గెలుచుకున్నారు. అంతేకాకుండా అక్టోబర్ 8 నుంచి అక్టోబర్ 16, 2025 వరకు జమ్మూ ఽ కాశ్మీర్‌లో జరిగిన 'జూడో క్లస్టర్' ఈవెంట్‌లో (ఇందులో టేక్వాండో, కరాటే,పెన్కాక్ సిలాట్ కూడా ఉన్నాయి) రెండు స్వర్ణ, రెండు రజత, నాలుగు కాంస్య పతకా లను గెలుచుకోవడం ద్వారా ఏపీ పోలీసులు రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చారు. ఈ క్రీడాకారులు మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ క్రీడా ాారులను అభినందించడమే కాకుండా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల ప్రతిష్టను పెంచినందుకు వారిని ప్రశంసించారు.

## అమరావతికి ట్రాఫిక్ ఫ్రీ జర్నీ.. నాలుగు లైన్లతో కొత్త ఆర్వోబీ.. ఎన్నో ఏళ్ల సమస్యకు తెర

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి వెళ్లేవారి కష్టాలు తొలగిపోనున్నాయి. మంగళగిరి నుంచి రాజధాని ప్రాంతానికి వెళ్లే మార్గంలో ఇబ్బం దిగా మారిన నిడమర్రు రైల్వే లెవెల్ క్రాసింగ్ సమస్యకు పరిష్కారం లభించింది. నిడమర్రు రైల్వే లెవల్ క్రాసింగ్ దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జికి గ్రీన్‌సిగ్నల్ రాగా.. ఇవాళ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారా లోకేష్‌లు శంకుస్థాపన చేశారు. రూ.142 కోట్లతో ఈ ఆర్వోబీని నిర్మించనున్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించింది.గుంటూరు జిల్లా నిడమర్రు రైల్వే లెవల్ క్రాసింగ్ వల్ల మంగళగిరి నుంచి అమరావతి, తాడికొండ వైపు రాకపోకలు కొనసాగించేవారికి ఇబ్బందులు ఎదురయ్యాయి. వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యేవి. అక్కడ తరచూ గేటు మూయడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రద్దీ



సమయంలో వాహన రాకపోకలు ఆగిపోవడంతో పాటుగా ప్రయాణ సమయం పెరగడం, అత్యవసర సేవలకు అంతరాయం ఎదురైంది. అలాగే మంగళగిరి దగ్గర ఉన్న క్రికెట్ స్టేడియానికి వెళ్లవారికి ఇబ్బందులు తప్పలేదు. ఈ విషయం మంత్రి లోకేష్‌కు తెలియడంతో ఆయన చొరవ తీసుకుని ఆర్వోబీ కోసం రైల్వే అధికారులకు రిక్వెస్ట్ చేయడంతో మంజూరు చేశారు. ఈ ఆర్వోబీ పూర్తయితే అమరావతి, తాడికొండ, మంగళగిరి, నిడమర్రు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయి. మంగళగిరి నుంచి నిడమర్రు, బేతపూడి, నీరుకొండ, కురగల్లు గ్రామాల ప్రజలకు ప్రమాయణ సమయం తగ్గుతుందని చెబుతున్నారు.నిడమర్రు ఆర్వోబీ 10 మీటర్ల ఎత్తు, 767.50 మీటర్లు పొడవు, 28 మీటర్ల వెడల్పుతో నాలుగు లైన్లుగా నిర్మించనున్నారు. రైల్వే లైన్‌తెలియడంతో ఆయన చొరవ తీసుకుని ఆర్వోబీ నుంచి మంగళగిరి వైపు 405.50 మీటర్లు, అమరాతి వైపు 362 మీటర్లు నిర్మాణం చేపట్టనున్నారు. ఆర్వోబీ నాలుగులైన్లుగా.. ప్రతి లైను 3.75 మీటర్లు.. గ్యారేజ్ వెడల్పు 15 మీటర్లు ఉంటుంది. 0.45 మీటర్లు చొప్పున రెండు వైపులా క్రాస్ బ్యారియర్లు, 0.45 మీటర్లు మధ్య డివైడర్ నిర్మించనున్నారు. సర్వీసు రోడ్డు డ్రైన్లతో కలిపి రెండు వైపులా 11 మీటర్లు(5.5ఐ2) 5.5 మీటర్ల వెడల్పు ఉంటుంది. రోడ్లతో కలిపి మొత్తం వంతెన వెడల్పు 28 మీటర్లు ఉంటుంది. నిడమర్రు ఆర్వోబీకి శంకుస్థాపన చేయడంతో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.


## దసరా నాటికి అందుబాటులోకి ఇంటిగ్రేటెడ్ టెర్మినల్

**కృష్ణా, జూన్ 17:** గన్నవరం విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ పనులను కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ(బుధవారం) ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో వృద్ధి చెందుతోందన్నారు. దేశంలో మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలకు రోడ్డు, రైలు, విమాన, నౌక రవాణా.. కార్గో సేవలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.ఏపీలో 8500 కిలో మీటర్ల జాతీయ రహదారిని ఎన్డీయే హయాంలో విస్తరించామని కేంద్ర మంత్రి వెల్లడించారు. విమాన సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల కన్నా ఎక్కువ నాణ్యతగల విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఉడాన్ పథకంతో దేశంలోని చిన్నా, మధ్యతరహా విమానాశ్రయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి



చేస్తున్నామని చెప్పారు. ఈ పథకంతో విమాన సౌకర్యం ప్రజలకు తక్కువ ఖర్చుతో అందుబాటులోకి రానుందన్నారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమానాశ్రయ డిజైనింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చారన్నారు. దసరా నాటికి ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రాష్ట్రం నడిబొడ్డున ఉన్న విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని దేశానికే తలమానికంగా అభివృద్ధి చేసి చూపిస్తామని భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు.

## హోంమంత్రి అనితపై వ్యాఖ్యలు.. అమర్నాథ్ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్లు





**అమరావతి:** హోంమంత్రి వంగలపూడి అనితను ఉద్దేశించి మాజీ మంత్రి, వైసీపీ నేత అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. మహిళా సంఘాలు, తెలుగు మహిళ నేతలు, అధికార కూటమి నాయకులు అమర్నాథ్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళల కట్టు, బొట్టు, వ్యక్తిత్వాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని మండిపడుతున్నారు.ఈ వ్యవహారంపై స్పందించిన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఒక హోంమంత్రిని మాత్రమే కాకుండా యావత్ మహిళా జాతిని అవమానించినట్టేనని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ కూడా అమర్నాథ్ వ్యాఖ్యలను ఖండించారు. ఒక దళిత మహిళను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం వైసీపీ విషపూరిత రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఇదే అంశంపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ.. హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలను అమర్నాథ్ వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో మహిళలను కించపరిచేలా మాట్లాడే వారి గురించి తాను కచ్చితంగా మాట్లాడతానని హెచ్చ రించారు. మహిళలపై వ్యాఖ్యలు చేసే వారు తమ ఇళ్లలో కూడా మహిళలు ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.మహిళలను అవమానించేలా మాట్లాడుతున్న వైసీపీ నేతలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అమర్నాథ్ వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మహిళ నాయకులు, మహిళా సంఘాలు ఆందోళనలు చేపట్టాయి.

## రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ఉత్కంఠ మంత్రుల కమిటీ విస్తృత చర్చ

**విశాఖ:** రుషికొండపై వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన విలాస భవనాల భవిష్యత్తుపై ఉత్కంఠ వీడటం లేదు. తెల్ల ఏనుగుల్లా మారిన ఈ ప్యాలెస్ కాంప్లెక్స్‌ను దేనికి ఉపయోగించాలనే అంశంపై కూటమి ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. ఇవాళ జరిగే మంత్రుల కమిటీ కీలక సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదానిపై అందరి దృష్టి నెలకొంది.రూ. 452 కోట్ల ప్రజాధనంతో నిర్మాణం: వైఎస్సార్సీపీ ప్రభుత్వం రుషికొండను తొలిచేసి రూ. 452 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన విలాసవంతమైన భవనాలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిని దేనికి వినియోగించాలన్నదానిపై సుదీర్ఘ చర్చలు నడుస్తున్నాయి. ఇందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు ముగ్గురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నేతృత్వంలోని కమిటీ ఇప్పటికే ఐదుసార్లు సమావేశమైంది. లీజు పద్ధతిలో తీసుకోవడంపై ఆసక్తి: వివిధ ప్రత్యామ్నాయాలపై విస్తృతంగా చర్చించింది.



లీజు పద్ధతిలో తీసుకోవడంపై పలు అంతర్జాతీయ ప్రైవేటు హోటల్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఏపీటీడీసీ సైతం ఇందుకు సుముఖత వ్యక్తం చేస్తోంది. ఈ లగ్జరీ ప్యాలెస్ కాంప్లెక్స్‌ను సాధారణ ప్రజలు సందర్శించేలా పర్యాటక ప్రాంతంగా మార్చాలని పర్యాటకశాఖ అధికారులు కోరుతున్నారు. కొంత ప్రైవేటు హోటల్స్‌కు లీజుకు ఇచ్చినా స్వదేశీ, విదేశీ పర్యాటకుల కోసం సాధారణ రుసుము వసూలుతో మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.నిర్వహణకు లక్షల్లో ఖర్చు: మరోవైపు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు విశాఖ గమ్య స్థానంగా మారుతున్న తరుణంలో ఈ భవనా లను ఆర్థిక రాజధానికి సరిపోయేలా వినియోగించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నా రు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న రుషికొండ ప్యాలెస్ భవనాలకు కేవలం విద్యుత్ బిల్లులకే నెలకు రూ. 12 లక్షల పైనే ఖర్చవుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గార్డెనింగ్ సహా ఇతర నిర్వహణ ఖర్చులకు ఇంకొన్ని లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. "ప్రస్తుతం ఖాళీగా ఉన్న రుషికొండ ప్యాలెస్ భవనాలకు కేవలం విద్యుత్ బిల్లులకే నెలకు 12 లక్షల పైనే ఖర్చవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గార్డెనింగ్ సహా ఇతర నిర్వహణ ఖర్చులకు ఇంకొన్ని లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. భవనాలను ఇలాగే వదిలేస్తే లోపలున్న కోట్ల రూపాయల విలువైన వస్తువులు పాడైపోయే ప్రమాదం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని లగ్జరీ ప్యాలెస్ కాంప్లెక్స్‌ను సాధారణ ప్రజలు సందర్శించేలా పర్యాటక ప్రాంతంగా మార్చాలని పర్యాటకశాఖ అధికారులను ఈ సందర్భంగా కోరుతున్నాం". – మూర్తి యాదవ్, జనసేన నేతవినియోగంపై సర్వత్రా చర్చ: భవనాలను ఇలాగే వదిలేస్తే లోపల ఉన్న కోట్ల రూపాయల విలువైన వస్తువులు పాడైపోయే ప్రమాదం ఉందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఇవాళ జరిగే మంరూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. త్రుల కమిటీ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. పర్యావరణ నిబంధనలకు, హైకోర్టు తీర్పులకు లోబడి ఈ భవనాలను సత్వరమే పర్యాటక రంగం కోసమో, ప్రజాప్రయోజనాల కోసమో వినియోగంలోకి తీసుకురావాలని అందరూ కోరుతున్నారు."లగ్జరీ ప్యాలెస్ కాంప్లెక్స్‌ను సాధారణ ప్రజలు సందర్శించేలా పర్యాటక ప్రాంతంగా రుషికొండను తీర్చిదిద్దాలి. కొంత ప్రైవేటు హోటల్స్‌కు లీజుకు ఇచ్చినప్పటికీ స్వదేశీ, విదేశీ పర్యాటకుల కోసం సాధారణ రుసుము వసూలుతో మ్యూజియం ఏర్పాటు చేయాలి. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు విశాఖ గమ్యస్థానంగా మారుతున్న తరుణంలో ఈ భవనాలను ఆర్థిక రాజధానికి సరిపోయేలా వినియోగించుకోవాలి" –

## అనితను రాజకీయంగా ఎదుర్కోలేకే వ్యక్తిత్వ హననానికి దిగజారారు

**అమరావతి, జూన్ 17:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మహిళల పట్ల జగన్‌కు, గొడ్డలి పార్టీ నేతలకు ఉన్న గౌరవం ఏపాటిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే అని అన్నారు. హోం మంత్రి అనితను రాజకీయంగా ఎదుర్కోలేకే వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని విమర్శించారు. గొడ్డలి పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ నేతల బూతులు ప్రజలు వినలేకపోయారని అన్నారు. గత రెండేళ్ల నుంచి రాష్ట్రంలో బూతుల గోల లేదని, ప్రజలు ప్రశాంతంగా ఉంటే ఉనికి చాటుకునేందుకు గొడ్డలి పార్టీ నేతలు యత్నిస్తున్నారని మండిపడ్డారు.మహిళల్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మారడం లేదని, ఇంగితం



లేకుండా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. మహిళలపై ద్వేషంతోనే వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మహిళల పట్ల చులకనగా మాట్లాడే నేతలకు ఈ సమాజంలో స్థానం లేదని గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.మహిళలంటే జగన్‌కు మొదటి నుంచీ ద్వేషం: సానా సతీశ్కులాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్ డీఎన్ఏ అని రాజ్యసభ సభ్యులు సానా సతీశ్ వ్యాఖ్యానించారు. తన రాజకీయ పబ్బం కోసం జగన్ కాపులను బలిపశువుల్ని చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. అన్నివర్గాల ప్రజలు.. జగన్ కుట్రలను తిరస్కరించి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేసినా మళ్లీ కులాల మధ్య చిచ్చుకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. జగన్ కుల చిచ్చులో భాగంగానే గుడివాడ అమర్‌నాథ్ దిగజారేలా హోం మంత్రి అనితపై విమర్శలు చేశారన్నారు. మహిళలంటే జగన్‌కు మొదటి నుంచీ ద్వేషమని.. కన్న తల్లి, సొంత చెల్లిని గెంటేయటమే ఇందుకు నిదర్శనమన్నారు. గుడివాడ అమర్‌నాథ్ బేషరతుగా హోంమంత్రి అనితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళల పట్ల వైసీపీ నేతల చిన్నచూపుకు ఇది నిదర్శనమమని సతీశ్ అన్నారు. అహంకారంతో ంత్రి అనితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ మహిళలను అవమానిస్తే సహించబోమన్నారు. మహిళల పట్ల గొడ్డలి పార్టీ వైఖరి ఇలాగే ఉంటే 2029లో ఆ 11 సీట్లు కూడా రావన్నారు. కష్టపడి స్వశక్తితో ఉన్నత స్థానానికి చేరుకున్న అనిత పట్ల ఇటువంటి వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. మహిళల పట్ల చులకనగా మాట్లాడే నేతలకు ఈ సమాజంలో స్థానం లేదని సానా సతీశ్ తెలిపారు.

## జూన్ 30 లోగా బయోమెట్రిక్ పూర్తి చేయకుంటే గ్యాస్ సబ్సిడీ కట్!

**ఆంధ్రజ్యోతి, జూన్ 17:** వంటగ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉజ్జ్వల () పథకం లబ్ధిదారులతో పాటు సబ్సిడీ పొందుతున్న సాధారణ గ్యాస్ వినియోగదారులు కూడా జూన్ 30 లోగా తమ బయోమెట్రిక్ ( ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ గడువులోగా బయోమెట్రిక్ పూర్తి చేయని వారి ఖాతాల్లో సబ్సిడీ జమ కాకుండా నిలిపివేయనున్నారు. ఏడాదిగా ఈ–కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడంతో ఈ నెల 30లోపు పూర్తి చేయాలని కేంద్రం నిర్దేశించింది.ఒకవేళ జూన్ 30 గడువు దాటిన తర్వాత బయోమెట్రిక్ పూర్తి చేసుకుంటే.. ఆ తేదీ తర్వాత తీసుకునే సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. గడువు ముగిసిన రోజు నుంచి బయోమెట్రిక్ పూర్తయ్యే మధ్య కాలంలో తీసుకునే సిలిండర్లపై సబ్సిడీని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని కేంద్రం తన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది.



TGTEL/25/A1132
మానవాళికి జనం వార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

## ఐర్లాండ్ పర్యటనలో ఈ నలుగురు కేవలం వాటర్ బాయ్స్‌గానే.



భారత జట్టు ప్రస్తుతం స్వదేశంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ ముగింపు దశకు చేరుకుంది. జూన్ 20న చెన్నై వేదికగా జరిగే చివరి వన్డేతో ఈ సిరీస్ ముగియనుంది. ఆ వెంటనే భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు బయలుదేరి వెళ్లనుంది. అక్కడ ఇరు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ పర్యటన కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇప్పటికే 16 మందితో కూడిన బలమైన జట్టును ఎంపిక చేసింది. కానీ, ఇక్కడే ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. జట్టులో చోటు సంపాదించి నప్పటికీ, అక్కడి పరిస్థితులు, సమీకరణాల వల్ల ఐదుగురు ఆటగాళ్లు కేవలం బెంచ్‌కే పరిమితమై, పర్యాటకులుగా మిగిలిపోయే ప్రమాదం కనిపిస్తోంది. ఈ జాబితాలో అందరినీ ఆశ్చర్యపరిచే మొదటి పేరు 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీ. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఏకంగా 776 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న ఈ యువ కింగ్, తన అద్భుత ప్రదర్శనతో ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు భారత జట్టులో స్థానం సంపాదించాడు. అయితే, ప్రస్తుత సమీకరణాల ప్రకారం ఐర్లాండ్ సిరీస్‌లో అతనికి తుది జట్టులో అవకాశం రావడం కష్టంగా మారింది. ఎందుకంటే ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ జోడీనే బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఈ యువ సంచలనం తన అరంగేట్రం కోసం మరికొంత కాలం వేచి చూడక తప్పదు. పేస్ బౌలింగ్ సమీకరణాలు.. ప్రసిద్ధ్, ప్రిన్స్ యాదవ్‌లకు నో ఛాన్స్? మరోవైపు, సీనియర్ వేగవంతమైన బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణకు కూడా తుది జట్టులో చోటు దక్కడం అనుమానంగానే ఉంది. అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా అద్భుతమైన ఫామ్‌లో ఉండటమే దీనికి ప్రధాన కారణం. దీనికి తోడు జట్టులో శివమ్ దూబే, నితీష్ రాణా రూపంలో ఇద్దరు పేస్ ఆల్‌రౌండర్లు అందుబాటులో ఉన్నారు. బ్యాటింగ్ లోతును పెంచేందుకు వీరికే యాజమాన్యం మొగ్గు చూపవచ్చు. ఐపీఎల్‌లో అదరగొట్టిన మరో యువ బౌలర్ ప్రిన్స్ యాదవ్ పరిస్థితి కూడా ఇంతే. బ్యాటింగ్‌లో పెద్దగా రాణించలేకపోవడం, ముగ్గురు ప్రత్యేక సీమర్లతోనే బరిలోకి దిగాలనే భారత్ వ్యూహం వల్ల ప్రిన్స్ యాదవ్ కేవలం డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితం కావలసి రావచ్చు.

కుల్దీప్ యాదవ్ స్థానంలో జట్టులోకి వచ్చిన లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌కు కూడా గట్టి పోటీ ఎదురవుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తుండటంతో, స్పిన్ విభాగంలో అతనికే మొదటి ప్రాధాన్యత దక్కనుంది. ఇక ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. అక్షర్ పటేల్ జట్టులమీకరణాలు.. ప్రసిద్ధ్, ప్రిన్స్ యాదవ్‌లకు నో ఛాన్స్? మరోవైపు, సీనియర్ వేగవంతమైన బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణకు కూడా తుది జట్టులో చోటు దక్కడం అనుమానంగానే ఉంది. అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా అద్భుతమైనో ఉండటం సుందర్‌కు మైనస్‌గా మారింది. అక్షర్ అటు బౌలింగ్‌తో పాటు ఇటు బ్యాటింగ్‌లోనూ నిలకడగాఅర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా ా రాణిస్తూ జట్టుకు నమ్మకమైన ఆటగాడిగా మారాడు. దీనికి భిన్నంగా సుందర్ ఈ ఫార్మాట్‌లో ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోవడంతో అతనికి తుది జట్టులో చోటు దక్కడం దాదాపు అసాధ్యమే. ప్రతిభ ఉన్నప్పటికీ జట్టులోని తీవ్రమైన పోటీ కారణంగా ఈ ఐదుగురు ఆటగాళ్లకు ఐర్లాండ్ పర్యటనలో నిరాశే ఎదురయ్యేలా ఉంది. అయితే, సుదీర్ఘమైన సీజన్ ముందున్న నేపథ్యంలో బెంచ్ బలాన్ని పరీక్షించడానికి యాజమాన్యం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

## లక్ష పెట్టుబడితో ఏకంగా రూ. 68 లక్షల లాభం.. కాసుల వర్షం కురిపించిన రూ.9ల స్టాక్.. మీదగ్గరుందా..!




షేర్ మార్కెట్‌లో ఏ క్షణంలో ఏ షేరు ఎలా దూసుకుపోతుందో ఊహించడం కష్టం. కానీ కొన్ని స్టాక్స్ మాత్రం ఇన్వెస్టర్ల పాలిట కల్పవృక్షాలుగా మారుతుంటాయి. కేవలం ఐదేళ్ల క్రితం రూ. 9 వద్ద ఉన్న ఒక సాధారణ షేరు, ఇప్పుడు ఏకంగా రూ. 600 మార్కును దాటేసి ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపించింది. లక్ష రూపాయల పెట్టుబడిని ఏకంగా రూ. 68 లక్షలు చేసిన ఆ మల్టీబ్యాగర్ స్టాక్ కథేంటో ఓసారి చూద్దాం..ఐదేళ్లలోనే అద్భుతం: రూ. 9 నుంచి రూ. 665ల వరకు దూకుడు..మనం మాట్లాడుకుంటున్నది వన్ గ్లోబల్ సర్వీస్ ప్రొవైడర్ లిమిటెడ్ గురించే. ఐదేళ్ల క్రితం అంటే జూన్ 18, 2021 న ఈ కంపెనీ ఒక్కో షేరు ధర కేవలం రూ. 9.70 మాత్రమే. కానీ నేడు మార్కెట్ (16 జూన్ 2026) ముగిసే సమయానికి ఈ షేరు విలువ ఏకంగా రూ. 696 కి చేరుకుంది. మంగళవారం ఒక్కరోజే ఈ స్టాక్ దాదాపు 30 రూపాయలు పెరిగింది. మొత్తంగా చూసుకుంటే ఈ ఐదేళ్ల కాలంలో ఇన్వెస్టర్లకు మైండ్ బ్లాక్ అయ్యేలా ఏకంగా 6,759 శాతం రిటర్న్స్ అందించింది.లక్ష పెట్టుబడి పెడితే.. ఇప్పుడు ఎంతంటే? ఈ షేరు సాధించిన వృద్ధిని అంచనా వేస్తే సామాన్యులకు సైతం షేర్ మార్కెట్ పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఐదేళ్ల క్రితం ఎవరైనా ఈ కంపెనీ నమ్మకంతో ఒక లక్ష రూపాయలు పెట్టుబడిగా పెట్టి, నేటి వరకు ఆ షేర్లను విక్రయించకుండా అలాగే ఉంచుకుని ఉంటే, వారి లక్ష రూపాయల విలువ ఇప్పుడు ఏకంగా రూ. 68 లక్షలకు చేరి ఉండేది. కేవలం ఐదేళ్లలోనే ఇంతటి భారీ లాభాలను అందించడం వల్లే మార్కెట్ నిపుణులు దీనిని అసలైన మల్టీబ్యాగర్ స్టాక్ అని కొనియాడుతున్నారు.ఏడాది కాలంలోనే డబ్బులు డబుల్..

ఈ కంపెనీ కేవలం ఐదేళ్ల సుదీర్ఘ కాలంలోనే కాదు, గడిచిన ఏడాది కాలంలో కూడా ఇన్వెస్టర్లకు అద్భుతమైన లాభాలను పంచింది. జూన్ 20, 2025 న ఈ షేరు ధర రూ. 235 వద్ద ఉండగా, ప్రస్తుతం అది రూ. 410 మేర పెరిగి 161 శాతం లాభాన్ని నమోదు చేసింది. అంటే గతేడాది పెట్టుబడి పెట్టిన వారి డబ్బు కూడా ఏడాది తిరగకముందే రెట్టింపు కంటే ఎక్కువే అయింది. ఈ నిరంతర ఎదుగుదల కారణంగానే కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 1,240 కోట్లకు చేరుకుంది.అసలు ఈ కంపెనీ ఏం చేస్తుంది?

వన్ గ్లోబల్ సర్వీస్ ప్రొవైడర్ లిమిటెడ్ అనేది 1992లో ప్రారంభమైన ఒక భారతీయ సంస్థ. హెల్త్‌కేర్ సొల్యూషన్స్, లైఫ్ సైన్సెస్ రంగంలో ఈ కంపెనీకి మంచి గుర్తింపు ఉంది. కేవలం వైద్య రంగ సేవలకే పరిమితం కాకుండా, ప్రస్తుత కాలానికి అనుగుణంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐటీ కన్సల్టెన్సీ సేవల రంగంలోకి కూడా అడుగుపెట్టి వేగంగా దూసుకుపోతోంది. ఈ వైవిధ్యభరితమైన వ్యాపార విస్తరణే కంపెనీ షేర్ల ధరలు పెరగడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

## ఇటు ప్రిన్స్.. అటు ఛోటా ప్యాకెట్.. సెంచరీలతో ఆఫ్ఘాన్ తాట తీసిన ఫ్యూచర్ జోడీ..!





మైదానంలోకి అడుగుపెట్టినప్పటి నుంచే భారత బ్యాటర్లు తమ ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. కెప్టెన్ రోహిత్ శర్మ 48 పరుగుల (39 బంతుల్లో) వ్యక్తిగత స్కోరు వద్ద అవుటైన తర్వాత, శుభ్‌మన్ గిల్ మరియు ఇషాన్ కిషన్ జంటగా కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. వీరిద్దరూ కేవలం డిఫెన్స్‌కే పరిమితం కాకుండా, ప్రతి బంతిని బౌండరీ దాటించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య 119 బంతుల్లోనే 170 పరుగుల అజేయమైన భారీ భాగస్వామ్యం (ఘుతీఅవతీంష్ట్రఱజూ) నమోదైంది. ప్రత్యర్థి బౌలర్లకు ఎక్కడా అవకాశం ఇవ్వకుండా మైదానం నలుమూలలా షాట్లు కొడుతూ స్టేడియాన్ని హోరెత్తించారు. సెంచరీలతో కదం తొక్కిన శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్..

ఈ మ్యాచ్‌లో క్లాస్, మాస్ ఇన్నింగ్స్‌ల అద్భుత కలయిక కనిపించింది. ఒకవైపు శుభ్‌మన్ గిల్ కేవలం 79 బంతుల్లోనే ఎంతో క్లాసిక్ షాట్లతో 104 పరుగులు పూర్తి చేసి తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. మరోవైపు, ఎడమచేతి వాటం బ్యాటర్ ఇషాన్ కిషన్ ప్రత్యర్థి బౌలింగ్ లైనప్‌ను ముక్కలు చేస్తూ కేవలం 71 బంతుల్లోనే 103 పరుగులు రాబట్టాడు. బౌలర్ బి సమీ వేసిన ఓవర్లలో వీరిద్దరూ వరుస బౌండరీలతో విరుచుకుపడ్డారు. సమీ తన 7 ఓవర్లలో ఏకంగా 67 పరుగులు సమర్పించుకున్నాడంటే భారత బ్యాటర్ల విధ్వంసం ఏ స్థాయిలో సాగిందో అర్థం చేసుకోవచ్చు.32, 33 ఓవర్లలో బౌండరీల వర్షం..

మ్యాచ్‌లో 32, 33వ ఓవర్లు హైలైట్‌గా నిలిచాయి. 32వ ఓవర్లో ఒక సిక్స్, రెండు ఫోర్లతో కలిపి మొత్తం 16 పరుగులు రాగా, ఆ తర్వాతి 33వ ఓవర్లో ఇషాన్ కిషన్, గిల్ కలిసి ఏకంగా 4 ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నారు. ఈ వరుస బౌండరీల దాడితో ప్రత్యర్థి జట్టు కెప్టెన్ పూర్తిగా చేతులెత్తేశాడు. భారత జట్టు రన్ రేట్ ప్రస్తుతం 8.06 గా ఉంది, ఇదే ఊపు కొనసాగితే నిర్ణీత ఓవర్లలో టీమిండియా అత్యంత భారీ రికార్డు స్కోరును నమోదు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. వన్డేలలో ఆఫ్ఘనిస్తాన్‌పై ఫాస్టెస్ట్ సెంచరీ (బంతుల ప్రకారం):

57 -- ఇయాన్ మోర్గాన్ (ఇంగ్లాండ్), మాంచెస్టర్, 2019
63 -- రోహిత్ శర్మ (భారత్), ఢిల్లీ, 2023
71 -- ఇషాన్ కిషన్ (భారత్), లక్నో, 2026, ఈరోజులి
76 -- గ్లెన్ మాక్స్‌వెల్ (ఆస్ట్రేలియా), ముంబై (వాంఖేడే), 2023
77 -- శుభ్‌మన్ గిల్ (భారత్), లక్నో, 2026, ఈరోజులి

మొత్తంమీద, శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్ ల వీరోచిత బ్యాటింగ్ ప్రదర్శన భారత క్రికెట్ భవిష్యత్తు సురక్షితమైన చేతుల్లో ఉందని మరోసారి నిరూపించింది. ఈ ఇద్దరు యువ ఆటగాళ్ల సెంచరీల దాటికి ప్రత్యర్థి జట్టు బౌలింగ్ విభాగం పూర్తిగా కుప్పకూలిపోయింది. ప్రస్తుత తరుణంలో భారత జట్టు భారీ స్కోరు దిశగా దూసుకుపోతుండటంతో మ్యాచ్‌పై టీమిండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. వన్డేలలో భారత కెప్టెన్లు చేసిన అత్యంత వేగవంతమైన సెంచరీలు (బంతుల వారీగా) :63 --

## ప్రైవేట్ జాబ్ చేస్తూ ఈ నెలలో రిటైర్ అవుతున్నారా?






ప్రైవేట్ రంగంలో పనిచేసే లక్షలాది మంది ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత ఒక పెద్ద ఆందోళనగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీవితాంతం స్థిరమైన పెన్షన్ హామీ లేకపోవడంతో, వృద్ధాప్యంలో ఆదాయం ఎలా వస్తుందనే ప్రశ్న చాలా మందిని కలవరపెడుతుంది. అయితే ప్రతి నెలా జీతం నుండి ౯ాఖీ కట్ అవుతున్న ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (జూఖీూ) ఆధ్వర్యంలోని ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్ (జూూ) ఒక ముఖ్యమైన భరోసాను అందిస్తోంది. చాలామంది ఉద్యోగులు ౯ాఖీలో జమయ్యే మొత్తం పదవీ విరమణ సమయంలో ఒకేసారి లభిస్తుందని మాత్రమే భావిస్తారు. కానీ ఇందులో ఒక కీలక అంశం జూూ. ఉద్యోగి జీతం నుంచి కట్ అయ్యే ౯ాఖీతో పాటు, యజమాని చెల్లించే వాటాలో ఒక భాగం జూూ ఖాతాలో జమ అవుతుంది. ఈ మొత్తం ఉద్యోగి పదవీ విరమణ తర్వాత నెలవారీ పెన్షన్ రూపంలో అందుతుంది. ఈ పెన్షన్ పొందడానికి కనీసం 10 సంవత్సరాల పెన్షన్‌కు అర్హత గల సర్వీస్ పూర్తి చేయాలి. అలాగే పూర్తి పెన్షన్ ప్రయోజనం పొందాలంటే ఉద్యోగి వయస్సు 58 సంవత్సరాలు పూర్తి కావాలి. ఇక్కడ పెన్షన్ అర్హత గల జీతం విషయంలో ఒక ముఖ్యమైన నిబంధన ఉంది. జూఖీూ ప్రస్తుత నియమాల ప్రకారం.. పెన్షన్ లెక్కించేందుకు గరిష్ఠ జీత పరిమితి నెలకు రూ.15,000 మాత్రమే. అంటే ఉద్యోగి బేసిక్ జీతం ఎంత ఎక్కువగా ఉన్నా, పెన్షన్ మాత్రం రూ.15,000 ఆధారంగానే లెక్కించబడుతుంది. ఉదాహరణకు కన్నయ్య అనే ఉద్యోగి మే 2026లో పదవీ విరమణ చేస్తున్నారని, అతను మొత్తం 50 సంవత్సరాలు జూూ కాంట్రిబ్యూషన్ చేశాడని అనుకుందాం. అప్పుడు అతని పెన్షన్ లెక్కింపు ఇలా ఉంటుంది: (15,000 ఐ 50)‚ 70 = రూ.10,714 (సుమారుగా). అంటే కన్నయ్యకు పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా సుమారు రూ.10,714 పెన్షన్ వస్తుంది. అయితే ఈ పథకంలో వయస్సు కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగి 58 ఏళ్లు పూర్తి కాకముందే పెన్షన్ తీసుకోవాలని నిర్ణయిస్తే, ప్రతి సంవత్సరం 4 శాతం చొప్పున పెన్షన్‌లో కోత పడుతుంది. ఉదాహరణకు 50 ఏళ్ల వయస్సులోనే పెన్షన్ ప్రారంభిస్తే, మొత్తం పెన్షన్‌లో గణనీయమైన తగ్గుదల ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందువల్ల జూఖీూ-జూూ పథకం ప్రైవేట్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో కనీస స్థిర ఆదాయాన్ని అందించే ఒక ముఖ్యమైన ఆర్థిక రక్షణగా మారుతోంది.

## సచిన్ రికార్డ్ బ్రేక్ చరిత్ర సృష్టించిన హిట్‌మ్యాన్.



ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. లిస్ట్-ఎ ( క్రికెట్‌లో 14,000 పరుగుల మైలురాయిని దాటి.. ఈ ఘనత సాధించిన ఐదో భారతీయ బ్యాటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కాడు. లక్నో వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తన ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో రోహిత్ ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం విశేషం. లక్నోలోని ఏకానా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం (ఖుఎఆఐఐఎ) వేదికగా బుధవారం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో సంచలన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తిరుగులేని ఓపెనర్‌గా గుర్తింపు తెచ్చుకున్న రోహిత్.. వన్డే, డొమెస్టిక్ వన్డేలతో కూడిన 'లిస్ట్-ఎ' క్రికెట్‌లో ఏకంగా 14 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. ఈ అద్భుతమైన ఫీట్ సాధించిన ఐదో ఇండియన్ బ్యాటర్‌గా రోహిత్ రికార్డు సృష్టించాడు. ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో హిట్‌మ్యాన్ మార్క్ రికార్డు.. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తనదైన శైలిలో సిక్సర్ బాది 14,000 పరుగుల క్లబ్‌లోకి అడుగుపెట్టాడు. ఇన్నింగ్స్ 4వ ఓవర్ మూడో బంతికి ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ వేసిన 141.3 కిలోమీటర్ల వేగంతో కూడిన షార్ట్ పిచ్ డెలివరీని రోహిత్ అంతే వేగంగా అంచనా వేశాడు. తన ఫేవరెట్ 'పుల్ షాట్' (ూబశ్రీశ్రీ ూష్ట్రశీ) తో మిడ్-వికెట్ మీదుగా బంతిని బౌండరీ అవతలికి తరలించాడు. ఈ సిక్సర్‌తో స్టేడియం మొత్తం మారుమోగిపోగా, రోహిత్ కెరీర్‌లో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడింది. సచిన్ రికార్డు బద్దలు.. కోహ్లీ తర్వాత రోహితే..!

లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 14 వేల పరుగులు పూర్తి చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. కేవలం 345 ఇన్నింగ్స్‌ల్లోనే రోహిత్ ఈ ఘనత సాధించగా.. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ (348 ఇన్నింగ్స్‌లు) రికార్డును ఆయన బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 290 అగ్రస్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్: 21,999 పరుగుల

మ్యాచ్ విశేషాలు.. పవర్‌ప్లేలో భారత్ హవా.. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగింది. యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ ఈ మ్యాచ్‌తో వన్డే అరంగేట్రం (ఐవఎబ) చేయగా.. కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్ తిరిగి ప్లేయింగ్ ఎలెవెన్‌లోకి వచ్చారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను అవుట్ చేయడం ద్వారా ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ తన కెరీర్‌లో మెయిడెన్ వన్డే వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో నంగ్యాలియా ఖరోటే అద్భుతమైన క్యాచ్‌తో జైస్వాల్‌ను పెవిలియన్

## బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండ




డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్స్ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది. ఏమిటీ డార్క్ ప్యాటర్న్స్‌బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్స్ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి. ఆర్‌బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్‌వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది. బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్స్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి. ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు. ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి. వినియోగదారులకు కలిగే లాభాలు: తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుం ది. తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి. పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది. ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..
TGTEL/25/A1132

# ఈ బ్యూటీకి బ్రేకప్ అయ్యిందా.?



యువతలో మంచి క్రేజ్ ఉన్న ఒక స్టార్ కిడ్ తన గత ప్రేమ బంధాల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. గతంలో తాను ఎదుటివారి కోసం తనను తాను ఎలా తగ్గించుకుందో చెబుతూ ఎమోషనల్ అయ్యింది. ఒంటరిగా జీవించడం ప్రారంభించిన తర్వాతే తనకు ప్రేమపై ఒక పరిణతి వచ్చినట్లు పేర్కొంది.హార్ట్ బ్రేక్ నుండి .సదరు బాలీవుడ్ నటి ఇటీవల జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ తన హార్ట్ బ్రేక్ అనుభవాలను పంచుకుంది. "ప్రేమలో విఫలమైనప్పుడు నేను బాగా ఏడుస్తాను, ఐస్ క్రీమ్ తింటాను. అరిజిత్ సింగ్ పాడిన విషాదకరమైన పాటలు వింటాను. ఆ తర్వాత కొద్దిసేపటికి ఆ బాధను మర్చిపోతాను" అంటూ చాలా సరదాగా సమాధానం ఇచ్చింది. సాధారణ యువతుల తరహాలోనే తాను కూడా బ్రేకప్ బాధను అనుభవిస్తానని తెలిపింది.అయితే గత బంధాల ద్వారా తాను ఎన్నో విషయాలను నేర్చుకున్నానని, ఆ పాఠాలు ముందే అర్థమై ఉంటే బాగుండేదని అభిప్రాయపడింది. ముఖ్యంగా ఒంటరిగా జీవించడం ప్రారంభించిన తర్వాత తన వ్యక్తిగత స్పేస్‌ను ప్రేమించడం అలవాటు చేసుకున్నానని పేర్కొంది.నన్ను నేను తగ్గించుకున్నాగత బంధాలలో తాను చేసిన తప్పుల గురించి చెబుతూ ఒక ప్రముఖ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో ఆమె భావోద్వేగానికి లోనైంది. "నా గత బంధాలలో నా కంటే ఎదుటివారే ఎక్కువగా వెలగాలని కోరుకునేదాన్ని. అందుకోసం నన్ను నేను తగ్గించుకునేదాన్ని. ఎదుటివారికి నచ్చేలా నన్ను నేను పూర్తిగా మార్చుకున్నాను. కానీ నన్ను ఎవరూ మార్చలేరనే సత్యాన్ని నేను ముందే గ్రహించి ఉంటే బాగుండేది. బంధాల కోసం మనం ఎప్పుడూ మన వ్యక్తిత్వాన్ని కోల్పోకూడదు" అని చాలా పరిణతితో కూడిన వ్యాఖ్యలు చేసింది. తనకంటూ ఒక సొంత స్థలాన్ని ఏర్పరచుకున్న తర్వాతే ప్రేమ మరియు బంధాలపై తనకు సరైన అవగాహన వచ్చిందని వెల్లడించింది.

# నేను అడిగిన ప్రశ్నకు ప్రభాస్ ఇచ్చిన ఆన్సర్ విని ఆశ్చర్యపోయా



డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన సినిమాలకు ఉండే ఫాలోయింగ్ సైతం తెలిసిందే. ఒకప్పుడు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. హీరో ప్రభాస్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే తాను అడిగిన ప్రశ్నకు డార్లింగ్ ఇచ్చిన ఆన్సర్ విని షాకయ్యానని అన్నారు. అసలు విషయానికి వస్తే.. టాలీవుడ్ జక్కన్న ఎస్.ఎస్. రాజమౌళి, రెబెల్ స్టార్ ప్రభాస్ కాంబినేషన్‌లో వచ్చిన 'బాహుబలి' చిత్రం భారతీయ సినీ చరిత్రను తిరగరాసింది. ఈ సినిమా కోసం ప్రభాస్ తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ఐదేళ్ల కాలాన్ని కేటాయించారు. అయితే, ఈ ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో ప్రభాస్ చూపించిన అంకితభావం, దర్శకుడిపై ఆయనకున్న నమ్మకం గురించి రామ్ గోపాల్ వర్మ చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.ఒకానొక సందర్భంలో ఆర్‌జీవీ స్వయంగా ప్రభాస్‌ను ఒక ప్రశ్న అడిగారట. ఒకే సినిమా కోసం ఆరు నెలల పాటు పూర్తి సమయాన్ని కేటాయించడం పట్ల ఎప్పుడైనా విచారం లేదా బాధ కలిగిందా అని ఆర్‌జీవీ ప్రశ్నించగా.. ప్రభాస్ ఇచ్చిన సమాధానం తనను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసిందని వర్మ వెల్లడించారు. ""సర్, ద వే ఫిల్మ్ ఈజ్ షేపింగ్ అప్, ఈ సినిమా షేప్ అవుతున్న విధానం చూస్తుంటే.. మూడు సంవత్సరాలు కాదు, ఇప్పుడు ఇప్పుడే ఆరు సంవత్సరాలు అడిగినా నేను రాజమౌళి గారికి ఇచ్చేస్తాను" అని ప్రభాస్ ఎంతో నమ్మకంతో బదులిచ్చారట.ప్రభాస్ నోట వచ్చిన ఈ మాటలు ఆయనకు సినిమా పట్ల ఉన్న అపారమైన కమిట్‌మెంట్‌ను, ప్రాజెక్ట్ విజయంపై ఆయనకున్న దృఢమైన నమ్మకాన్ని తెలియజేస్తాయని ఆర్‌జీవీ ప్రశంసించారు. ఒక స్టార్ హీరో తన కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సామాన్యమైన విషయం కాదని, అది కేవలం ప్రభాస్‌కు మాత్రమే సాధ్యమైందని ఆయన అన్నారు. దర్శకుడు రాజమౌళి తన నిజాయితీ, పని పట్ల ఉన్న నిబద్ధత ద్వారానే ప్రభాస్‌లో అలాంటి అచంచలమైన విశ్వాసాన్ని కలిగించగలిగారని ఆర్‌జీవీ వివరించారు. కథపై దర్శకుడికి ఉన్న స్పష్టత, నటీనటులను నడిపించే తీరు చూశాకే ప్రభాస్ అందుకే 'బాహుబలి' అంతటి ప్రపంచ స్థాయి విజయాన్ని సాధించిందని అన్నారు. నిజానికి బాహుబలి సినిమాతో ప్రభాస్ స్థాయి ప్రపంచవ్యాప్తంగా మారిపోయింది.

# ఒకప్పుడు క్రేజీ హీరోయిన్ స్టార్ హీరోలతో సినిమాలు చేసింది



చాలా మంది హీరోయిన్స్ కొన్ని సినిమాలకే పరిమితం అవుతున్నారు. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుంది. అందం, అమాయకత్వం, అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అప్పట్లో కుర్రాళ్ల కలల రాణి. తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ.. కొన్నేళ్లపాటు సౌత్ ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేసింది. దాదాపు నాలుగు పదుల వయసులోనూ ప్రేమ, పెళ్లికి దూరంగా ఉంటూ సింగిల్ లైఫ్ ఎంజాయ్ చేస్తుంది.అప్పట్లో వరుస సినిమాలతో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ గా మారింది. ప్రస్తుతం అడవులలో ఉండే జంతువుల ఫోటోస్ మరింత అందంగా తీస్తూ తనకు నచ్చిన రంగంలో ప్రశాంతమైన జీవితాన్ని గడిపేస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? ఎన్టీఆర్, ఉదయ్ కిరణ్, బాలకృష్ణ, నితిన్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో కలిసి నటించింది ఆ ముద్దుగుమ్మ.అప్పట్లో వరుస సినిమాలతో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ గా మారింది. ప్రస్తుతం అడవులలో ఉండే జంతువుల ఫోటోస్ మరింత అందంగా తీస్తూ తనకు నచ్చిన రంగంలో ప్రశాంతమైన జీవితాన్ని గడిపేస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? ఎన్టీఆర్, ఉదయ్ కిరణ్, బాలకృష్ణ, నితిన్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో కలిసి నటించింది ఆ ముద్దుగుమ్మ.ఆమె ఎవరో కాదు సీనియర్ హీరోయిన్ సదా. 2003లో నితిన్ హీరోగా నటించిన జయం సినిమాతో తెలుగు చిత్ర రంగంలోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఒకప్పుడు కుర్రాళ్ల కలల రాణిగా మారిపోయింది ఈ వయ్యారి భామ. ఆ తర్వాత విక్రమ్ చియాన్ నటించిన అపరిచితుడు సినిమాతో మరింత ఫేమస్ అయ్యింది. దీంతో ఈ ముద్దుగుమ్మకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి.ఆమె ఎవరో కాదు సీనియర్ హీరోయిన్ సదా. 2003లో నితిన్ హీరోగా నటించిన జయం సినిమాతో తెలుగు చిత్ర రంగంలోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఒకప్పుడు కుర్రాళ్ల కలల రాణిగా మారిపోయింది ఈ వయ్యారి భామ. ఆ తర్వాత విక్రమ్ చియాన్ నటించిన అపరిచితుడు సినిమాతో

# 120 కోట్ల బడ్జెట్.. ఓటీటీలను షేక్ చేసింది.




ఓటీటీ ప్రపంచంలో టాప్ 10 సినిమాల జాబితా నిరంతరం మారుతూ ఉంటుంది. ఒక కొత్త సినిమా విడుదల కాగానే, అది నంబర్ వన్ స్థానం కోసం పోటీ పడటం మొదలుపెడుతుంది. ఇప్పుడు ఓటీటీలో ఇటీవల విడుదలైన ఒక కొత్త హారర్-కామెడీ చిత్రం సంచలనం సృష్టించింది. మనం మాట్లాడుకుంటున్నది అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్‌ల చిత్రం 'భూత్ బంగ్లా'. అక్షయ్ కుమార్ , ప్రియదర్శన్ జంట "హేరా ఫేరి, "భూల్ భులయ్యా," "గరమ్ మసాలా" వంటి ఐకానిక్ కామెడీ చిత్రాలను అందించారు.14 సంవత్సరాల తర్వాత ఈ జంట తిరిగి రావడం ప్రత్యేకంగా చెప్పాల్సిందే. అక్షయ్ కుమార్, మిథిలా పాల్కర్‌లతో పాటు, ఈ చిత్రంలో టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామికా గబ్బి, జిషు సేన్‌గుప్తా, అస్రాని కూడా కీలక పాత్రల్లో నటించారు. రాజ్‌పాల్ యాదవ్ , పరేష్ రావల్‌ల కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన బలం. అక్షయ్ కుమార్ కామెడీ అసమానమైనది. అతని గత పది చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలవ్వడం లేదా సగటుగా నిలవడంతో, ఈ చిత్రంతో అక్షయ్ కుమార్ అద్భుతమైన పునరాగమనం చేయడం గమనార్హం.14 సంవత్సరాల తర్వాత ఈ జంట తిరిగి రావడం ప్రత్యేకంగా చెప్పాల్సిందే. అక్షయ్ కుమార్, మిథిలా పాల్కర్‌లతో పాటు, ఈ చిత్రంలో టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామికా గబ్బి, జిషు సేన్‌గుప్తా, అస్రాని కూడా కీలక పాత్రల్లో నటించారు. రాజ్‌పాల్ యాదవ్ , పరేష్ రావల్‌ల కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన బలం. అక్షయ్ కుమార్ కామెడీ అసమానమైనది. అతని గత పది చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలవ్వడం లేదా సగటుగా నిలవడంతో, ఈ చిత్రంతో అక్షయ్ కుమార్ అద్భుతమైన పునరాగమనం చేయడం గమనార్హంభూత్ బంగ్లా సినిమా కథ, తమ పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన ఒక పాత రాజభవనాన్ని పొందిన అర్జున్ (అక్షయ్ కుమార్), అతని సోదరి మీరా (మిథిలా పాల్కర్) చుట్టూ తిరుగుతుంది. ఆ రాజభవనం శపించబడిందని, పెళ్లికూతుళ్లను మాయం చేసే వధుసూర్ అనే ప్రమాదకరమైన రాక్షసుడు అక్కడ తిరుగుతున్నాడని స్థానిక గ్రామస్తులు హెచ్చరిస్తారు. అర్జున్ వీటన్నింటినీ మూఢనమ్మకంగా కొట్టిపారేసి, తన సోదరికి రాజభవనంలో వివాహాన్ని ఏర్పాటు చేస్తాడు. పెళ్లి వేడుకల సమయంలో జరిగే విచిత్రమైన, భయానక సంఘటనలు ఎదురవుతాయి. భూత్ బంగ్లా సినిమా కథ, తమ పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన ఒక పాత రాజభవనాన్ని పొందిన అర్జున్ (అక్షయ్ కుమార్), అతని సోదరి మీరా (మిథిలా పాల్కర్) చుట్టూ తిరుగుతుంది. ఆ రాజభవనం శపించబడిందని, పెళ్లికూతుళ్లను మాయం చేసే వధుసూర్ అనే ప్రమాదకరమైన రాక్షసుడు అక్కడ తిరుగుతున్నాడని స్థానిక గ్రామస్తులు హెచ్చరిస్తారు. అర్జున్ వీటన్నింటినీ మూఢనమ్మకంగా కొట్టిపారేసి, తన సోదరికి రాజభవనంలో వివాహాన్ని ఏర్పాటు చేస్తాడు. పెళ్లి వేడుకల సమయంలో జరిగే విచిత్రమైన, భయానక సంఘటనలు ఎదురవుతాయి. అక్షయ్ కుమార్ నటించిన 'భూత్ బంగ్లా' సినిమా నిర్మాణానికి మొత్తం రూ. 120 కోట్లు ఖర్చయింది. ఏప్రిల్ 2026లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఈ

# నంది అవార్డుల వేడుక నిర్వాహణ..



రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించే దిశగా ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నూతన పాలకవర్గం ముందడుగు వేసింది. ఈ మేరకు నూతన పాలకవర్గం తొలి బోర్డు సమావేశం సోమవారం విజయవాడ ఫార్చ్యూన్ మురళి పార్క్ హోటల్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ విషయాన్ని ూ్రాఖీణజ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్. విశ్వనాథన్ తెలిపారు. ఈ సమావేశానికి కార్పొరేషన్ ఛైర్మన్ పి. భరత్ భూషణ్ అధ్యక్షత వహించగా, మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్. విశ్వనాథన్, డైరెక్టర్లు వై. ఝాన్సీ, సుమన్ తల్వార్, ఎస్. శివాజీ, చదలవాడ శ్రీనివాసరావు, బుర్రా సాయి మాధవ్, కందిమళ్ల సాంభశివరావు, వివేక్ కూచిభొట్ల, వి. సముద్ర, కే. ఉమామహేశ్వరరావు, ఎస్. వెంకట కృష్ణా రెడ్డి, జి. రాజ్ వెంకటేశ్వర యాదవ్, డి. సత్యనారాయణ, దుర్గా ప్రసాద్ సాహులు హాజరయ్యారు. ఈ క్రమంలోనే పలు ఆసక్తికర నిర్ణయాలు తీసుకున్నారు.సమావేశంలో రాష్ట్రంలో చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగాల సమగ్రాభివృద్ధికి అవసరమైన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో పరిశ్రమ పురోగతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బోర్డు డైరెక్టర్ల సభ్యుల్లో ఒకరు చిక్కాల మెహర్ రమేష్ కుమార్ ను ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసే ప్రక్రియను పూర్తి చేశామన్నారు. బోర్డు సమావేశానంతరం ఈజీఎమ్ (జుఞతీఖశీతీఎఅఖుతీఎ +వఅవతీఖ్రశ్రీ ఎవవ్‌ఱఅస్త్ర) మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, ప్రోత్సాహకాలు, పెట్టుబడుల ఆకర్షణ, చిత్రీకరణకు అనుకూల వాతావరణం కల్పించడం తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణ (రూట్ మ్యాప్) రూపొందించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతంలో ప్రకటించిన నంది అవార్డులు, భవిష్యత్తులో నిర్వహించాల్సిన నంది అవార్డుల ప్రదానోత్సవానికి సంబంధించిన వివిధ అంశాలు, విధివిధానాలు, సూచనలపై సమావేశంలో ప్రత్యేకంగా

# ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసింది.



ఈ ఫోటోలో కనిపిస్తున్న ముద్దుగుమ్మ చేసింది తక్కువ సినిమాలే కాదు కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న క్రేజీ హీరోయిన్స్ లో ఈ చిన్నది ఒకరు. మలయాళీ చిత్రపరిశ్రమకు చెందిన ఈ అమ్మాయి బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. చైల్డ్ ఆర్టిస్టుగా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి వెండితెరపై సందడి చేసింది.తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో హీరోయిన్ గానూ సక్సెస్ అయ్యింది. పేరుకు మలయాళీ అయినా తెలుగులోనే ఎక్కువగా క్రేజ్ సొంతం చేసుకుంది. చూడటానికి పక్కింటి అమ్మాయిలా ఉండే ఈ భామ తన అందంతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్, నాని వంటి స్టార్ హీరోలతో కలిసి నటించింది.తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో హీరోయిన్ గానూ సక్సెస్ అయ్యింది. పేరుకు మలయాళీ అయినా తెలుగులోనే ఎక్కువగా క్రేజ్ సొంతం చేసుకుంది. చూడటానికి పక్కింటి అమ్మాయిలా ఉండే ఈ భామ తన అందంతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్, నాని వంటి స్టార్ హీరోలతో కలిసి నటించింది.అతి తక్కువ సమయంలో భారీగా ఫాలోయింగ్ సంపాదించుకుంది. కానీ ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ చేసిన ప్రతి సినిమాలో అద్భుతమైన నటనతో ప్రశంసలు

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com